# తరంగాలు

జాతీయ దిన పత్రిక

RNI . TELTEL / 2022 / 83463

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, శనివారం 20 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :28 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna


## 25 వరకు కస్టడీ పొడిగింపు




2లో..

జనవరి 16కు తదుపరి విచారణ వాయిదా

నక్సలైట్ల పేరు చెప్పి ప్రముఖుల ఫోన్లపై నిఘా

జడ్జీల ఫోన్లూ ట్యాప్ చేశారు: సిట్

ప్రభుత్వ పెద్దలు కాల్చమంటే కాల్చేస్తారా?

సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ప్రశ్న

## మళ్లీ భగ్గుమన్న బంగ్లా

'ఇంక్విలాబ్ మంచా' నేత ఉస్మాన్‌బిన్ హదీ మృతి ▸ సింగపూర్‌లో తుదిశ్వాస ▸ అట్టుడికిన ఢాకా ▸ 'బంగ్లా'లోని భారతీయులు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరికలు




**ఢాకా, డిసెంబర్,19 తరంగాలు:** బంగ్లాదేశ్‌లో మరోసారి ఉద్రిక్తతలు పరిస్థితి చోటుచేసుకున్నాయి. ర్యాడికల్ ఇస్లామిక్ సంస్థ 'ఇంక్విలాబ్ మంచా' నాయకుడు, విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ బిన్ హదీ (32) మరణవార్త దేశంలో అగ్గిరాజేసిం ది. వేలాది మంది ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. భారత్‌తోపాటు అవామీ లీగ్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈనెల 12ను షరీఫ్ ఉస్మా న్ హాదిపై కాల్పులు జరపడంతో ఆయన్ను సింగపూర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నాంఅక్కడ చికిత్సపొందుతూ హదీ

వివరాలు 2లో..



నిజాయతీ..

## సమగ్రతే ముఖ్యం

- పబ్లిక్ సర్వీస్ అధికారుల ఎంపికలో అవే కీలకం
- నియామకాల్లో పారదర్శకత, నమ్మకాన్ని పెంచాలి
- యూపీఎస్సీ విశ్వసనీయ సంస్థ
- పీఎస్సీ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- పీఎస్సీ ఛైర్‌పర్సన్ల సదస్సు వేదికపై రాష్ట్రపతికి జ్ఞాపిక బహూకరిస్తున్న యూపీఎస్సీ
- ఛైర్మన్ అజయ్‌కుమార్. చిత్రంలో టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్ డిసెంబర్,19 తరంగాలు:** యూపీఎస్సీ, రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు.. సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని పెంపొందించే దిశగా పనిచేస్తున్నాయని, దేశ పురోగతిలో అవి నిరంతరం భాగస్వాములు కావాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగుల ఎంపిక విధానంలో నిజాయతీ, సమగ్రత కలిగిన అభ్యర్థులకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని

వివరాలు 2లో..

## బెట్టింగ్ యాప్ ప్రమోటర్ల ఆస్తుల జప్తు

పీఎంఎల్‌ఏ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు

నిందితుల్లో యువరాజ్ సింగ్, ఊతప్ప, సోనూసూద్, నేహాశర్మ తదితరులు

అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.7.93 కోట్లు



2లో..

గ్రీన్‌కార్డు లాటరీ

## ప్రోగ్రామ్ నిలిపివేత

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

వర్సిటీల్లో కాల్పుల నేపథ్యంలో నిర్ణయం

**వాషింగ్టన్ డిసెంబర్,19 తరంగాలు:** గ్రీన్ కార్డ్ లాటరీ ప్రోగ్రామ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. బ్రౌన్ యూనివర్సిటీ, ఎంఐటీ కాల్పుల ఘటనలో నిందితుడు ఈ లాటరీ ద్వారానే అమెరికాలోకి ప్రవేశించాడన్న సమాచారంతో ఈమేరకు ఆదేశాలు జారీ చేశారు. ఘాతుకానికి పాల్పడిన వ్యక్తిని పోర్చుగల్‌కు చెందిన క్లాడియో నెవెస్ వాలెంటే (48)గా అక్కడి పోలీసులు గుర్తించారు. నిందితుడు 2017లో డైవర్సిటీ వీసా లాటరీ ద్వారా అమెరికాలో



## ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామా?

66శాతం ప్రజాదరణ ఉంటే నా సవాల్ స్వీకరించండి

ఆ పదిమంది ఎమ్మెల్యేలతో సీఎం రాజీనామా చేయించాలి

ఎన్నికల్లో ఎవరి శాతం ఎంతో ప్రజలే తేలుస్తారు

స్పీకర్ ముందు పచ్చి అబద్ధాలా? పదవుల కోసం ఇంత దిగజారుడా?

సిరిసిల్లలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్,19 తరంగాలు:** 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డీ.. మీకు నిజంగానే 66 శాతం ప్రజాదరణ ఉంటే నా సవాల్ స్వీకరించండి. మా పార్టీ నుంచి మీరు సంత లో పశువుల్లా ఎత్తుకెళ్లిన ఆ పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రండి. అప్పుడు ప్రజలే చెప్తారు.. ఎవరి శాతం ఎంతో.. ఎవరి బతుకెంతో.. ఎవరి సత్తా ఎందో.. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందాం రా' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారుఅప్పుడు ప్రజలు ఏవైపు ఉన్నారో నిర్ణయిస్తారని, దమ్ముంటే తన సవాల్

వివరాలు 2లో..

ఫార్మాసిస్టులు

## కావలెను!

2013 తరువాత కనపడని రిక్రూట్‌మెంట్ గతేడాది నోటిఫికేషన్

ఇచ్చి.. మరచిన ప్రభుత్వం

ఈఐఎస్‌ఐ పరిధిలో 70 శాతం ఫార్మాసిస్టుల పోస్టులు ఖాళీ

డిస్పెన్సరీల్లో ఫార్మాసిస్టులు లేకున్నా.. భారంగా నెట్టుకొస్తున్న వైనం

2027 నాటికి ఫార్మాసిస్టులందరూ రిటైర్డ్!




2లో..

## ఇదేం తీరు?

- ప్రతిపక్షాల ప్రశ్నలకు మొఖం చాటేసిన ప్రధాని మోడీ
- అర్థాంతరంగా ముగిసిన పార్లమెంటు సమావేశాలు
- రవీంద్రుడిపై సెటైర్లు.. నెహ్రూపై అక్కసు
- యథాప్రకారవిదేశీ టూర్లకు వెళ్లిన పిఎం



**న్యూఢిల్లీ డిసెంబర్,19 తరంగాలు:** : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు అర్ధంతరంగా ముగిసాయి. ఈనెల 1 నుంచి 19వ తేదీ వరకు జరిగిన ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల ఆందోళనల్ని పట్టించుకోకుండా తాను అనుకున్నది కోరుకున్నది చేసుకొని సభను వాయిదా వేసుకొని వెళ్లిపోయింది. ఈ దఫా లోక్‌సభ సమావేశాల్లో పక్కా ఆర్‌ఎస్‌ఎస్ అజెండా అమల్లోకి

వివరాలు 2లో..



## ఆర్థిక సాయం చేయండి

నల్లమల సాగర్‌కు చేయూత నివ్వండి

కేంద్ర మంత్రులకు సిఎం విజ్ఞప్తి

**న్యూఢిల్లీ డిసెంబర్,19 తరంగాలు:** రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలని, పెండింగ్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమైనారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన చంద్రబాబు కరవు పీడిత ప్రాంతాల దాహార్తిని తీర్చేందుకు, సాగునీటి అవసరాల కోసం గోదావరి వరద జలాల

వివరాలు 2లో..

తరంగాలు
Tharangalu Daily News Paper
శనివారం 20 డిసెంబర్ 2025

## నిజాయతీ.. సమగ్రతే ముఖ్యం

మొదటి పేజి తరువాయి

సూచించారు. మిగిలిన అంశాలకంటే నిజాయతీ, సమగ్రతలే అత్యంత ముఖ్యమైనవని తెలిపారు. శుక్రవారమిక్కడ రామోజీ ఫిల్మ్‌సిటీలో రెండురోజుల పాటు జరగనున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల 26వ జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, యూపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ అజయ్‌కుమార్, తెలంగాణ మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంతో పాటు పలు రాష్ట్రాల పీఎస్సీల ఛైర్‌పర్సన్లు, ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రపతి మాట్లాడుతూ.. "అభ్యర్థుల నైతిక దృక్పథాన్ని అర్థం చేసుకునేందుకు ఇతర సాధనాలు, పద్ధతుల్ని కమిషన్లు గుర్తించాలి. సివిల్ సర్వెంట్లుగా నియమితులయ్యే యువత.. సమాజంలో వెనుకబడిన, అణగారిన, అసహాయుల కోసం పనిచేయాలి. మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సున్నితత్వం కలిగి ఉండాలి. సాంకేతికతలో ఎదురయ్యే సవాళ్లను కమిషన్లు ముందుగానే గుర్తించి పారదర్శకతను మరింత బలోపేతం చేయడం, విశ్వసనీయత పెంచడం ద్వారా ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన అధికారుల బృందాలను తీర్చిదిద్దాలి. సర్వీసులు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్.. రాజ్యాంగంలో ప్రత్యేక భాగాన్ని కేటాయించి, ప్రత్యేక విధులు, బాధ్యతలకు ప్రాముఖ్యమిచ్చారుజాతి నిర్మాతల కలలు నిజం చేస్తున్న పీఎస్సీలురాజ్యాంగ ఆదర్శాలైన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, సమానహోదా, అవకాశాలు దేశం పనితీరుకు ప్రమాణాలుగా ఉన్నాయి. ఈ దిశగా మార్గనిర్దేశం చేస్తూ, సివిల్ సర్వెంట్ల ఎంపికలో జాతి నిర్మాతల కలలను పీఎస్సీలు నిజం చేస్తున్నాయి. యూపీఎస్సీ, రాష్ట్రాల పీఎస్సీలకు పనిచేస్తున్న, పనిచేసిన ఛైర్‌పర్సన్లు, కమిషన్ బృందాలను అభినందిస్తున్నా. అత్యంత విశ్వసనీయత కలిగిన ప్రభుత్వ సంస్థల్లో యూపీఎస్సీ ఒకటి. నిష్పక్షపాతంగా అధికారులను ఎంపిక చేస్తోంది. సివిల్, పబ్లిక్ సర్వీసుల్లో అత్యంత నైపుణ్యం కలిగిన బృందాలను సిద్ధం చేస్తున్న యూపీఎస్సీకి గొప్ప పరపతి ఉంది. వివిధ రాష్ట్రాల పీఎస్సీలు ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో భాగస్వాములై.. రాజ్యాంగం నిర్దేశించిన విధులు నిర్వర్తిస్తున్నాయి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేలా అడుగులు వేస్తున్నాం. సర్వీస్ కమిషన్లు భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే సివిల్ సర్వెంట్ల బృందాన్ని నిర్మించడంలో తమ బాధ్యతలు నిరంతరంగా నిర్వర్తిస్తూనే ఉండాలి" అని సూచించారుపీఎస్సీల ఛైర్‌పర్సన్లతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. చిత్రంలో మంత్రి సీతక్క, యూపీఎస్సీ ఛైర్మఅజయ్‌కుమార్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులపారదర్శకత, నిష్పక్షపాతం పునాదిగా ఉండాలి: గవర్నంగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కచ్చితమైన కాలపరిమితితో నిష్పక్షపాతంగా, ప్రతిభ ఆధారిత నియామకాలు చేపట్టాలి. సమర్థులైన వ్యక్తులు ప్రభుత్వ పరిపాలనలోకి వచ్చేలా చూడాలి. ప్రశ్నపత్రం తయారీ నుంచి మూల్యాంకనం, ఇంటర్వ్యూల వరకు ప్రతి ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంతో వ్యవహరించాలి. నియామకాలకు పీఎస్సీలు క్యాలండర్ ప్రకటించి.. దాన్ని రాజీ లేకుండా పాటించాలి. టీజీపీఎస్సీ గత ఏడాది లక్ష్యం మేరకు అన్ని పరీక్షలను విజయవంతంగా నిర్వహించి, అర్హులైన యువతకు రికార్డుస్థాయిలో ఉద్యోగాలు కల్పించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది" అని ప్రశంసించారు.సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవసరం: యూపీఎస్సీ ఛైర్మన్యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. "పబ్లిక్ సర్వీస్ కమిషన్ల బలోపేతం కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీవోఈ) ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఉమ్మడి నిబంధనలు, ఉత్తమ విధానాలను ఒకరితో ఒకరు పంచుకోవడానికి, పారదర్శకతను పెంచేందుకు ఇది ఉపయోగపడుతుంది. రాష్ట్రాల పీఎస్సీల కోసం 100 ముఖ్యమైన న్యాయ తీర్పులతో కూడిన నియమావళి సిద్ధం చేస్తున్నాం. వీటి ఆధారంగా న్యాయవివాదాలను అధిగమించేలా ముందుకు వెళ్లవచ్చు" అని తెలిపారు. కమిషన్లకు సోషల్ మీడియా పెద్దసవాలుగా మారిందని, అభ్యర్థుల్లో అపోహలు సృష్టిస్తూ పీఎస్సీల విశ్వసనీయతను కొన్ని మీడియా వేదికలు దెబ్బతీస్తున్నాయని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. పారదర్శక నియామకాలతో ప్రతిభ ఆధారంగా అత్యుత్తమ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఈ సదస్సుకు 24 మంది పీఎస్సీల ఛైర్మన్లు వచ్చారని తెలిపారు.

## ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామా?

మొదటి పేజి తరువాయి

స్వీకరించాలని కేటీఅర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్లలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వా మిక విధానాలు, ఫిరాయింపు ఎమ్మెల్యేల ద్వంద్వ వైఖరిని కేటీఆర్ కడిగిపారేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట మార్చడంలో సిద్ధహస్తుడని కేటీఆర్ విమర్శించారు. 'నిన్న హైదరాబాద్ ప్రెస్‌మీట్‌లో రేవంత్ రెడ్డి మొదట కాంగ్రెస్ 66 శాతం గెలిచిందని, ఇది ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదమని గొప్పలు చెప్పారు. సరిగ్గా ఐదు నిమిషాలకే మాట మార్చి.. ఇవి స్థానిక అంశాలపై జరిగిన ఎన్నికలని, ప్రభుత్వానికి సంబంధం లేదని తప్పించుకున్నారని మండిపడ్డారు. ఫిరాయింపు ఎమ్మె ల్యేల తీరుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుగతంలో మంత్రులుగా, స్పీకర్లుగా పనిచేసిన కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కేవలం 'గడ్డిపోచ' లాంటి పదవుల కోసం ఇంతలా దిగజారి వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. 'బయట కాంగ్రెస్‌లో చేరామని మైకుల్లో ప్రగల్భాలు పలికి, రాహుల్‌గాంధీ కండువా కప్పారని చెప్పుకున్న ఈ పెద్ద మనుషులుఇప్పుడు స్పీకర్ విచారణలో మాత్రం తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని పచ్చి అబద్ధాలు చెబు తున్నారు. పదవుల కోసం సూరు పట్టుకొని గబ్బిలాల్లా వేలాడుతున్న వీరి బతుకులు పూర్తిగా ఆగమైపోయాయి' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి దుస్థితికి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్పారరైతులు, మహిళలు, బీసీలను మోసం చేసినందుకే ఈ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రె స్‌కు కర్రు కాల్చి వాత పెట్టారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికార యంత్రాంగాన్ని, పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం గులాబీ జెం డా వైపే నిలిచారని స్పష్టం చేశారు.

# ఫార్మాసిస్టులు కావలెను!

హైదరాబాద్, డిసెంబర్,19 తరంగాలు: :

ఫార్మాసిస్ట్.. అసుపత్రుల్లో వైద్యు లు రాసే మందులను చీటీని చూసి.. మందులను, సూదులను అందించే కీలకమైన ఉద్యోగి. అయితే ఫార్మాసిస్ట్ స్థానంలో అటెండర్, స్వీపర్ పనిచేస్తూ రోగులకు మందు లను ఇస్తుంటే ఏమవుతుంది..? ఎప్పుడో ఒకప్పుడు ఒక డ్రగ్‌కు బదులుగా ఇంకో డ్రగ్ ఇచ్చే అవకాశం ఉంటుంది.. దీనితో రోగి ప్రాణానికే ప్రమాదం ఏర్పడుతుంది. ఈఎస్ఐ ఆధ్వర్యంలో నడిచే చాలా డిస్పెన్సరీల్లో ఫార్మాసిస్ట్‌లు లేరు. అక్కడ అందుబాటులోఉన్న స్వీపర్లు, అటెంటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఫార్మాసిస్ట్ చేసే పనులను చేయిస్తుండగా.. స్టాఫ్ నర్స్‌లు, ఏఎన్ఎంలను కూడా వినియోగిస్తున్నారుకోటి మందికి అవే దిక్కు..రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆధ్వర్యంలో మొత్తం 70 వరకు డిస్పెన్సరీలు ఉన్నాయి. హైదరాబాద్ జేడీ పరిధిలో 53 డిస్పెన్సరీ లు, వరంగల్ జేడీ పరిధిలో మరో 17 డిస్పెన్సరీలు పనిచేస్తున్నాయి. రాష్ట్రంలో సుమా రు 20 లక్షల మంది (వారి కుటుంబ సభ్యులతో కలుపుకుంటే.. సుమారు కోటి మంది) ఈఎస్ఐ లబ్ధిదారులకు ప్రాథమికంగా ఈ డిస్పెన్సరీలే దిక్కు. మొదట డిస్పెన్సరీలలో ప్రాథమిక పరీక్షల అనంతరం వ్యాధిని బట్టి.. స్పెషలిస్ట్‌లు ఉండే నాచారంలోని ఈఎస్ఐ ఆసుపత్రికి గానీ.. లేదా ఎర్రగడ్డలోని ఈఎస్ఐసీ ఆసుపత్రికిగానీ రిఫర్ చేస్తుంటారుఅటెండర్లు.. స్వీపర్లే.ఒకరు తక్కువగా ఉంటే ఫరవాలేదు.. కానీ ఒక్కరుకూడా లేకపోతే ఎలా.. డిస్పెన్సరీలు ఎలా నడుస్తున్నాయి.. రోగులకు ఎలా.. ఎవరు మందులు ఇస్తున్నారనే అనుమానం కలుగుతుంది కదా.. దీనికి తాత్కాలికంగా ఒక ఆలోచన చేశారు.. దానినే అమలు చేస్తున్నారు. ఒకచోట సీపర్.. మరోచోట అటెండర్.. ఇంకోచోట డేటా ఎంట్రీ ఆపరేటర్.. ఫార్మాసిస్ట్‌గా అవతారం ఎత్తి.. రోగులకు మందులు ఇస్తున్నారస్టోర్‌కు వచ్చే మందుల వివరాలను నమోదు చేసుకుంటున్నారు. కొండొకచో.. ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్స్‌లతో.. ఫార్మాసిస్ట్‌ల పనులను చేయిస్తున్నారు. దీనితో ఎప్పుడేం జరుగుతుందోననే భయం.. సిబ్బందిలో కనపడుతోంది. అయితే ఇవేమీ తెలియని రోగులు మాత్రం.. మందులు ఇచ్చారనే సంతోషంతో వెళుతున్నారు.. మందులు ఇచ్చేవారందరూ.. ఫార్మాసిస్ట్‌లే అనే నమ్మకంతో రోగులు మందులు తీసుకుని వెనుతిరుగుతున్నారుఒక్క ఫార్మాసిస్ట్‌కూడా లేని డిస్పెన్సరీలు రాష్ట్రంలో చాలానే ఉన్నాయి. ముఖ్యంగా చెప్పుకోవాలంటే.. శంషాబాద్‌లోని ఈఎస్ఐ డిస్పెన్సరీ.. అలాగే కార్మికులతో కళకళలాడే పటాన్‌చెరు.. ఇంకా జహీరాబాద్.. ఇస్నాపూర్.. ఇలా అనేక డిస్పెన్సరీల్లో ఫార్మాసిస్ట్‌లు లేకపోవడంతో ఇతర సిబ్బందితో.. కొన్నిసార్లు కాంట్రా క్ట ఉద్యోగులే ఫార్మాసిస్ట్ అవతారం ఎత్తుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 70 వరకు డిస్పెన్సరీలు ఉంటే.. ఇందులో 70 శాతం వరకు ఫార్మాసిస్ట్‌లు లేరు. గడిచిన 12 ఏండ్లుగా రిక్రూట్‌మెంట్ లేకపోవడంతో.. చాలా మంది రిటైర్డ్ అయ్యారు. ఉన్నవారుకూడా రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉన్నారునోటిఫికేషన్ ఇచ్చారు.. భర్తీ మరిచారు. .ఇదిలాఉండగా.. ఈ విషయాన్ని అనేక దఫాలుగా ఈఎస్ఐ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో.. ఎట్టకేలకు 25 సెప్టెంబర్ 2024న సుమారు 600 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇస్తూ ఉత్తుర్వులు జారీచేసింది. దీని ప్రకారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ ద్వారా భర్తీ ప్రక్రియను చేపట్టా రు. కానీ గడిచిన 15 నెలలుగా దానిని పూర్తి చేయడంపై దృష్టి సారించడం లేదు.పేరుకే 10 విభాగాలకు చెందిన 600 పోస్టుల భర్తీకి క్లియరెన్స్ వచ్చినా.. కేవలం 99 పోస్టులు ఫార్మాసిస్ట్ గ్రేడ్–2తోపాటు 272 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి ప్రక్రియను ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు దీనికి సంబంధించిన ఫలితాలను మాత్రం విడుదల చేయలేదు. దీనితో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఫార్మాసిస్ట్‌ల కొరత తీరుతుందని.. గడిచిన 15 నెలలుగా ఎదురుచూస్తున్నా.. ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న సంకేతాలు రావడం లేదు. దీనితో పేరుకే నోటిఫికేషన్ ఇచ్చారుగానీ.. భర్తీ మరిచారనే ఉద్యోగ సంఘాలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నాయి. 2013 తరువాత కనపడని రిక్రూట్‌మెంట్.ఎర్రగడ్డ, నాచారం ఆసుపత్రులను పక్కనపెడితే.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70 వరకు డిస్పెన్సరీల్లో మాత్రం ఫార్మాసిస్ట్‌ల కొరత తీవ్రంగా వేధిస్తోంది. దీనికి ప్రధాన కారణం.. 2013 తరువాత ఇప్పటి వరకు ఫార్మాసిస్ట్‌లను భర్తీ చేయకపోవడమే. వాస్తవానికి ఒక్కో డిస్పెన్సరీని పరిశీలిస్తే.. విభాగంలో పనిచేయడానికి ఇద్దరు ఫార్మాసిస్ట్‌లు అవసరం. అంటే ఒక్కో డిస్పెన్సరీలో మొత్తం ముగ్గురు ఫార్మాసిస్ట్‌ల సేవలు అవసరం ఉంటాయికొన్నిసార్లు.. ఒకరు తక్కువున్నా ఎలాగోలా సర్దుకోవచ్చు. కానీ ఒక్క ఫార్మాసిస్ట్ లేకపోతే ఎలా.. అనే సమస్య ఇప్పుడు డిస్పెన్సరీలను పట్టిపీడిస్తోంది. 2013లో ఒకసారి ఫార్మాసిస్ట్‌లను భర్తీ చేశారు. ఇప్పటివరకు అటువేపు చూడలేదు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే.. 2027 నాటికి మొత్తం మంది ఫార్మాసిస్ట్‌లు రిటైర్డ్ అయ్యే పరిస్థితి నెలకొందని ఈఎస్ఐ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు.

## బెట్టింగ్ యాప్ ప్రమోటర్ల ఆస్తుల జప్తు

న్యూఢిల్లీ, డిసెంబర్19: ఆన్లైన్ బెట్టింగ్, మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కేసు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ (ఈడీ) అధికారులు స్పీడ్ పెంచారు. బెట్టింగ్ యాప్ ప్రమోటర్ల ఆస్తులను ఆస్తులను జప్తు చేశారు. రూ.1,000 కోట్లకు పైగా విలువైన బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, నటుడు సోనూసూద్ ఆస్తులను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసినట్లు అధికారిక వర్గాలు శుక్రవారం తెలిపాయిఫెడరల్ దర్యాప్తు సంస్థ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత నటి నేహాశర్మ, మోడల్ ఊర్వశి రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా ఆస్తులను కూడా జప్తు చేసినట్లు పేర్కొన్నాయి. తాజాగా అటా చ్ చేసిన ఆస్తుల విలు వ రూ.7.93 కోట్లని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జప్తు చేసిన ఆస్తుల లో సోనూసూద్‌కు చెందిన సుమారు రూ.1 కోటి, చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, నేహాశర్మకు చెందిన రూ.1.26 కోట్లు, ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, అంకుష్ హజ్రాకు చెందిన రూ.47 లక్షలు, ఊర్వశీరౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్లు ఉన్నా యని అధికారులు తెలిపారుఈ ప్రముఖులందరినీ ఈడీ గతంలో విచారించిన విష యం తెలిసిందే. ఈ ఆస్తులను 1ఎక్స్‌బీఈటీ(1ఎక్స్‌బెట్) బెట్టింగ్ యాప్ ద్వారానే మనీ లాండరింగ్ (పీఎంఎల్‌ఏ) చేసినట్లు పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా కొంతకా లం క్రితం మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేష్ రైనాకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు అన్ని విషయాలూ తెలిసే 1ఎక్స్‌బెట్, దాని అనుబంధ సంస్థల ప్రమోషన్‌కు విదేశీ సంస్థ లతో ఒప్పందాలు చేసుకున్నారని ఈడీ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్‌ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల స్థిరాస్తిని, సురేశ్ కు చెందిన 6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్‌లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్ వేదికగా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేసిన విషయం తెలిసిందే.

## మళ్ళీ భగ్గుమన్న బంగ్లా

మొదటి పేజి తరువాయి

మృతిచెందాడు. ఈ వార్త దావానలంలా దేశమంతా వ్యాపించింది. తెల్లవా రేసరిసరికి పెద్ద ఎత్తున ఆందోళనలకు దారి తీసింది. ఆ దేశ రాజధానిలో నిరసనకారులు, ఢాకా యూనివర్సిటీ విద్యార్థులు పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేశారు. హదీపై కాల్పులు జరి పిన నిందితులు భారత్ పరారయ్యారని ఆరోపిస్తూ భారత దౌత్య కార్యాలయాల వైపు దూ సుకెళ్లారు. అవామీ లీగ్ పార్టీ ప్రధాన కార్యాలయంలోకి వెళ్లి అక్కడి ఫర్నీచర్, సామగ్రిని ధ్వంసం చేశారుఆ దేశ జాతిపిత షేక్ ముజిబూర్ రెహమాన్, అవామీ లీగ్ పార్టీ నేత, చిట్టగాంగ్ నగర మాజీ మేయర్ మొహియుద్దీన్ నివాసాలకు నిప్పుపెట్టారు. ఢాకాలోని చారిత్రక సాంస్కృతిక సంస్థ ఛాయానట్ ప్రాంగణాన్ని ధ్వంసం చేసి నిప్పంటించారు. సంగీత వాద్యాలను ధ్వంసం చేశారు. చటోగ్రామ్‌లోని భారత అసిస్టెంట్ హైకమిషనర్ నివాసంపై నిరసనకారులు రాళ్లు రువ్వారు. భారత్‌కు వ్యతిరేక నినాదాలతో హోరెత్తించా రభద్రతా బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను అడ్డుకున్నారు. సీసీ టీవీల ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తిం చి కఠిన చర్యలు తీసుకుంటామని ఆ దేశ సాంస్కృతిక సలహాదారు ముస్తఫా సర్వర్ ఫారూఖీ ప్రకటించారు. మరోవైపు దౌత్య కార్యాలయాల్లో నిరసనకారుల దాడులపై బంగ్లాదేశ్ ఒత్తిడిని ఐక్యరాజ్యసమితి (ఐరాస)తో పాటు అంతర్జాతీయ సమాజం నుంచి ఎదుర్కొంటున్నది. మీడియా కార్యాలయాలకు నిపుఆందోళనకారులు 'ప్రొథమ్ ఆలో', 'ది డైలీ స్టార్'తోపాటు పలు మీడియా సంస్థల కార్యాలయాలకూ నిప్పుపెట్టారు. 'మాకు ఊపిరా డటం లేదు.. ఎగసిపడుతున్న మంటలు, దట్టమైన పొగ మా ప్రాణాలు తీయబోతున్నాయి' అంటూ 'ది డైలీ స్టార్' రిపోర్టర్ జైమా ఇస్లాం సోషల్ మీడియాలో చేసిన పోస్టు అక్కడి తీవ్రతను ప్రపంచానికి తెలియజేసింది. ఆయా కార్యాలయాల్లో దట్టమైన పొగలో చిక్కుకున్న 27 మందిని అగ్నిమాపక, ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వారిని సురక్షితంగా కాపాడి భవనా ల పైకప్పుల నుంచి బయటకు తీసుకొచ్చారు. సీనియర్ సంపాదకుడు నూరుల్ కబీర్‌పైనా నిరసనకారులు భౌతిక దాడికి దిగారు. 'భారత ఏజెంట్' అని దూషిస్తూ ఈ దాడులు చేశారు.

నేడు హదీ అంత్యక్రియలు

2024లో అప్పటి ప్రధాని షేక్ హసీనాను పదవీచ్యుతురాలిని చేయడంలో షరీఫ్ ఉస్మాన్‌బిన్ హదీ ముఖ్యపాత్ర పోషించాడు. దేశవ్యాప్తంగా ఉద్యమ జ్వాలను రగిలించడంలో హదీ పాత్ర ఉంది. అందుకే ఆయనకు బంగ్లాదేశ్ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఆయన మృతివార్తను వారు జీర్ణించుకలేకపోతున్నారు. హదీ మృతదేహం శుక్రవారం విమానాశ్రయానికి చేరుకుందిదీంతో వేలాది మంది మద్దతుదారులు విమానాశ్రయం వద్దకు వచ్చారు. . శనివారం మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పార్లమెంట్ భవనం ఎదుట ఉన్న మానిక్ మియా వేదికలో హదీ అంత్యక్రియలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బలగాలను ఢాకాను మోహరించాయిహదీ మృతికి నివాళిగా శనివారం దేశవ్యాప్తంగా సంతాప దినం పాటించాలని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది.

# ఆర్థిక సాయం చేయండి

మొదటి పేజి తరువాయి

మళ్లింపు కోసం చేపట్టే పోలవరం– నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. 2026–27 కేంద్ర బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. పూర్వోదయతో గ్రోత్ ఇంజన్‌గా ఏపి మారనుందని, విద్య, నైపుణ్యాకల్పన, వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, హౌసింగ్, రహదారులు, సాగునీటి ప్రాజెక్టుల లాంటి కీలకమైన రంగాల్లో పూర్వోదయ నిధులు అందించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. సాస్కీ కింద మంజూరైన వివిధ ప్రాజెక్టులను సత్వరం చేపట్టాలని కోరారు. విశాఖలో యూనిటీమాల్ నిర్మాణం, అఖండ గోదావరి కింద చేపట్టిన హేవ్ లాక్ బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు, గండికోట పర్యాటక ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో మూడు వర్కింగ్ విమెన్ హాస్టళ్ల నిర్మాణాల పూర్తికి నిధులివ్వాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్ల ఆర్థిక సహకారం అవసరమని అన్నారు..కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించా లని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు.

పోలవరం ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి పెండింగులో ఉన్న అనుమతులు వెంటనే వచ్చేలా చూడాలని కోరారు.వంశధార నది వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుల అమలు ఇంకా పూర్తిగా జరగడం లేదని తెలిపారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం శ్రీకాకుళం జిల్లాలోని కరువు ప్రాంతాల నీటి అవసరాలకు అత్యవసరమని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచాలని భావిస్తోందని, దీనికి సంబంధించి భూసేకరణకు కూడా సిద్ధమైందని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం దీనిపై ముందుకు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం నిలువరించాలని చంద్రబాబు కోరారు.కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు విశాఖ, విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులను ఆమోదించాలని కోరారు. కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్‌ను నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు, ఎపిలో సహజ వాయువు, ఎల్ఎన్‌జి రంగంలోని కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని ఎల్ఎన్‌జి టెర్మినల్లను మరింతగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్రం హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. బిజెపి కార్యనిర్వాహక అధ్యక్షులు నితిన్ నబీన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎం వెంట రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎంపిలు ఉన్నారు.

# 25 వరకు కస్టడీ పొడిగింపు

హైదరాబాద్, సిటీ బ్యూరో డిసెంబర్ 19 (విజయక్రాంతి) : ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ స్పెషల్ ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావుకు మరోసారి భంగపాటు తప్పలేదు. దర్యాప్తునకు ఆయన సహకరించడం లేదని సిట్ చేసిన వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. ప్రభాకర్‌రావు కస్టడీని మరో వారం రోజుల పాటు.. డిసెంబర్ 25 వరకు పొడిగిస్తూ శుక్రవారం సంచలన ఆదేశాలు జారీచేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టి స్ మహదేవన్ ధర్మాసనం ఎదుట తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీని యర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వినిపించిన వాదనలు సంచలనం రేపాయికేవలం రాజకీయ నాయకులే కాదు.. నక్సలైట్ల పేరు చెప్పి అనే క మంది ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారు. ఇందులో జడ్జీలు, వారి డ్రైవ ర్లు కూడా ఉన్నారు అని వారు కోర్టు దృష్టికి తెచ్చారు. ఇది రాజకీయ సమ స్య కాదు.. పౌరుల వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన తీవ్రమైన అంశం. ప్రభుత్వ పెద్దలు ఎవరినైనా కాల్చమని చెబితే కాల్చేస్తారా అని ప్రభాకర్ రావు తీరును ప్రశ్నించారు. 'పోలీస్ కస్టడీలో ప్రభాకర్ రావు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదుడివైజ్లలో ఎలాంటి సమాచారం లేకుండా ముందుగానే ధ్వంసం చేశారు. ఐక్లౌడ్, జీమెయిల్ డేటా కూడా డిలీట్ చేశా రు. అందుకే మరో వారం కస్టడీ కావాలి' అని కోరారు. క్యాన్సర్ పేషెంట్‌ను వేధిస్తున్నారని.. ప్రభాకర్‌రావు తరఫున సీనియర్ న్యాయవాదులు దామా శేషాద్రి నాయుడు, రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు. సిట్ తీరును ఆ న్యాయవాదులు తప్పుబట్టారు. 'ప్రభాకర్‌రావు 69 ఏళ్ల వృద్ధుడు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడుఆయన పట్ల కనీస మానవత్వం చూపడం లేదు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు ఏకధాటి గా విచారిస్తూ వేధిస్తున్నారు' అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తనకు వ్యతిరేకంగా తానేసా క్ష్యం చెప్పేలా ఒత్తిడి తెస్తున్నారని. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 20, 21 ఉల్లంఘన అని వాదించారు. ఇప్పటికే 17 సార్లు పిలిచి 96 గంటలకు పైగా విచారించారని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం సిట్ వాదనలతో ఏకీభవించిందిప్రభాకర్‌రావు కస్టడీని మరో వారం రోజులు పొడిగిస్తు న్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 25 వరకు ఆయన సిట్ అదుపులోనే ఉండాలని, డిసెంబర్ 26న ఆయనను విడుదల చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణ పేరుతో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్ద ని.. అరెస్ట్, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం చేపట్టవద్దని సిట్‌కు స్పష్టంచేసింది. తదుపరి విచారణ ను జనవరి 16కు వాయిదా వేసింది.ప్రభాకర్‌రావు ల్యాప్‌టాప్, ట్యాబ్, ఫోన్లలో డేటా మొత్తం డిలీట్ కావడంతో.. సిట్ ఇప్పుడు ఫోరెన్సిక్ నివేదికపైనే ఆశలు పెట్టుకుంది. ఈ వారం రోజుల కస్టడీలోనైనా ఆయన నోరు విప్పించేందుకు, ధ్వంసమైన సాక్ష్యాధారాలకు సంబంధించిన సమాచారం రాబట్టేందుకు సిట్ అధికారులు ప్రయత్నించనున్నారు.

## వేయి స్తంభాల గుడి
# పునరుద్ధరణలో కీలక మైలురాయి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

- నాట్య మంటపం పునరుద్ధరణ పనులు పూర్తి
- కాకతీయుల శిల్పకళా వైభవం కాపాడుతూ సంరక్షణ
- వారసత్వ సంపద పరిరక్షణకు కేంద్రం నిబద్ధత




వరంగల్, డిసెంబర్ 19 (తరంగాలు ప్రతినిధి):

వరంగల్ హన్మకొండలోని చారిత్రక వేయి స్తంభాల గుడి పునరుద్ధరణ పనుల్లో కీలక మైలురాయిని అధిగమించడం ఆనందకరమని కేంద్ర సాంస్కృతిక శాఖ మాజీ మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి అన్నారు. కాకతీయుల అద్భుత శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలిచే ఈ ఆలయ నాట్య మంటపం పునరుద్ధరణ పనులు తాజాగా పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు. తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే వేయి స్తంభాల గుడి పునరుద్ధరణకు అవసరమైన నిధులు కేటాయించామని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. గత నెలలో వరంగల్ పర్యటన సందర్భంగా ఆలయాన్ని సందర్శించి, పునరుద్ధరణ పనుల పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అప్పట్లో పనుల్లో జాప్యం జరగడంపై ఆరా తీసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారుప్రాచీన వారసత్వ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా, ఆలయ అసలైన కట్టడపు రూపురేఖలను కాపాడుతూ అత్యంత జాగ్రత్తగా పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు కిషన్ రెడ్డి వివరించారు. కాకతీయుల కాలం నాటి శిల్పకళ, నిర్మాణ నైపుణ్యం యథాతథంగా నిలిచేలా నిపుణుల పర్యవేక్షణలో పనులు నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశపు అమూల్యమైన వారసత్వ సంపదను భావి తరాలకు అందించడమే లక్ష్యంగా గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వేయి స్తంభాల గుడి వంటి చారిత్రక కట్టడాల సంరక్షణ దేశ సాంస్కృతిక గౌరవాన్ని ప్రపంచానికి చాటేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు

## దోపిడీకి పాల్పడిన నేరస్తులను
# అరెస్టు చేసిన రైల్వే పోలీసులు



ఖమ్మం: రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ అంజలి తెలిపిన వివరములు ప్రకారం దూకుడు చేసిన వారిపై సీఆర్. నెంబర్.17/2020 యు/ఎస్ ఐపీసీ 392 ప్రకారం కేసు నమోదు చేశారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన శ్రీపాల్ జైన్ అను వ్యక్తి విజయవాడలో ఉంటూ బంగారం, వెండి వ్యాపారము నిర్వహిస్తూ విజయవాడ నుండి ఖమ్మం కు ఆర్డర్ల పై బంగారపు వెండి వస్తువులను తయారు చేసి షాపుల్లో ఇస్తాడని అతని వద్ద బంగారపు ,వెండి వస్తువులను దొంగిలించాలని దురుద్దేశంతో అదే రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మీనా లాల్ అతని తమ్ముడు భరత్ కుమార్ మాలీ లు దొంగతనం చేపించడానికి రాజస్థాన్ కు చెందిన భరత్ సోలంకి, రఫీ ఖాన్ మహేష్ లను కిరాయి ఒప్పందం పై దొంగతనం చేయుటకు రాజస్థాన్ నుంచి పిలిపించి తేదీ. 02 మార్చి 2020 న శ్రీపాల్ జైన్ ఖమ్మంలో గాంధీ చౌక్ నుండి రైల్వే గేట్ ద్వారా ఖమ్మం రైల్వే స్టేషన్ కు శాతవాహన ఎక్స్ప్రెస్ కు 19:45 గంటలకు, విజయవాడకు వెళ్ళుటకు ఒంటరిగా వస్తుండగా భరత్ సోలంకి, రఫీ ఖాన్ మహేష్ లు కలిసి శ్రీపాల్ జైన్ పై దాడి చేసి బంగారపు ఆభరణములు వెండి వస్తువులు ఉన్న బ్యాగును గుంజుకొని వారిలో ఒకరైన రఫీ ఖాన్ తను తెచ్చుకున్న చాకుతో శ్రీపాల్ జైన్ ఎడమజాతి పై గడ్డం పై గాయపరిచి యాక్టివా స్కూటీపై పారిపోయారు. దొంగలించిన వస్తువుల విలువ రూ4,16,000/ ఉంటాయి. ఇట్టి కేసులో మీనా లాల్ ను గతంలో అరెస్టు చేశారు. ఇట్టి కేసు దర్యాప్తు అధికారి కి సహకరించిన ఎస్ఐ జె .సురేష్ , హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, మురళీకృష్ణ, కానిస్టేబుల్స్ అస్సాను, ప్రభాకర్, నాగరాజు, నాగరాజరావు , రామకృష్ణ రఫీ రమేష్ షరీఫ్, సురేష్ , రఫీ, లను ఇన్స్పెక్టర్ అభినందించారు. ఈరోజు అట్టి కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కొరకు కాజీపేట రైల్వే కోర్టుకు పంపుతున్నట్లుగా రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ అంజలి తెలిపినారు .

# ఇదేం తీరు?

మొదటి పేజి తరువాయి

తెస్తున్నట్టు స్పష్టమైంది. దీనికి 'వందేమాతరం' గీతం 150 ఏండ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని, పార్లమెంటులో దీనిపై ప్రత్యేక చర్చను ప్రభుత్వం చేపట్టింది. ఆ గీత రచయిన రవీంద్రనాథ్ ఠాగూర్‌ను అవమానపరిచేలా బిజెపి సభ్యులు సభలో వ్యాఖ్యలు చేశారు. స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ 'బాబు రవీంద్ర' అని వ్యాఖ్యలు చేసి, ఆ తర్వాత మరో సభ్యుడు అభ్యంతరం చెప్పడంతో 'తప్పు'ను సరిదిద్దుకుంటున్నానని చెప్పుకొచ్చారు. వందేమాతరంపై చర్చ సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధాని మోడీ నేతృత్వంలో బిజెపి సభ్యులు తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాల ప్రదర్శన ఆయా సభ్యుల వ్యాఖ్యల్లో స్పష్టంగా కనిపించింది. అదే సమయంలో లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన పలు బిల్లులపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసనలు, అభ్యంతరాలు వ్యక్తంచేశాయి. దేన్నీ అధికార బిజెపి పట్టించుకోలేదు. తామనుకున్న ఎజెండాను పార్లమెంటులో ముగించుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారు. యథాప్రకారం ప్రధాని మోడీ పార్లమెంటు సమావేశాలు జరిగే సమయంలో విదేశీ పర్యటనలకు వెళ్లారు. బీమారంగంలో వందశాతం విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పిస్తూ కేంద్రప్రభుత్వం తెచ్చిన బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. సభలో నిరసనల మధ్య ఈ బిల్లును కేంద్రం ఆమోదించుకుంది. దేశవ్యాప్తంగా బీమా ఉద్యోగులు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నా, కేంద్రం పట్టించుకోలేదు. విద్యుత్ సవరణ చట్టం-2025ను పార్లమెంటు ఎజెండా జాబితాలో పెట్టినా, విద్యుత్ ఉద్యోగుల అల్టిమేటంతో ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. దేశ భద్రతకు చెందిన అణుశక్తి రంగానికి సంబంధించిన సవరణ బిల్లును కూడా మోడీ ప్రభుత్వం ఆమోదం తెలుపుకుంది. ఈ బిల్లు ద్వారా దేశ రక్షణరంగంలోకి ప్రయివేటు పెట్టుబడుల్ని ఆహ్వానించేందుకు మార్గం సుగమం అయ్యింది. గ్రామీణ పేదలపై కక్షసాధింపుఅన్నింటికీ మించి గ్రామీణ పేదలపై కేంద్రం కక్షకట్టింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, ప్రభుత్వ స్పాన్సర్డ్ స్కీంగా మారుస్తూ చట్ట సవరణ చేశారు. ఈ నిర్ణయం సరైంది కాదనీ, గ్రామీణ ప్రజలు ఉపాధిని కోల్పోతారని ప్రతిపక్షాలు గొంతుచించుకొని కేకలు వేసినా, లోక్‌సభలో తీవ్ర నిరసనలు వ్యక్తం చేసినా, పార్లమెంటు ప్రాంగణంలో ఆందోళనలు నిర్వహించినా మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ చట్టానికి తాననుకున్నట్టే మహాత్మాగాంధీ పేరును తొలగించి సవరణలు చేసుకొని, సభను వాయిదా వేసుకొని వెళ్లిపోయింది. ఈ బిల్లులపై తొందరపాటు శాసన ప్రక్రియ వద్దంటూ ప్రతిపక్షాలు ఎంత చెప్పినా మోడీ సర్కార్ లెక్కచేయలేదు. కనీసం బిల్లును జాయింట్ పార్లమెంటు కమిటీకి సిఫార్సు చేయాలని కోరినా కేంద్రం అంగీకరించలేదు. దీనిపై దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళనలు చెలరేగుతున్నాయి. చివరకు ఢిల్లీలో వాయుకాలుష్యంపై చర్చించేందుకు కూడా మోడీ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయలేదు. ఉన్నత చదువుల్ని పూర్తిగా ప్రయివేటుకు అప్పగిస్తూ ప్రతిపాదించిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు-2025ను ప్రతిపక్షాల ఒత్తిడి మేరకు సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపారు. మొత్తంగా కేంద్రం 8 బిల్లుల్ని ప్రతిపక్షాల తీవ్ర అభ్యంతరాలు, నిరసనల మధ్య ఆమోదించుకొని, నామ్‌కే వాస్తేగా రెండు బిల్లుల్ని జేపీసీ, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలకు సిఫార్సు చేసింది. ఎజెండాలో పెట్టిన మరికొన్ని బిల్లుల్ని సభలో ప్రవేశపెట్టే ధైర్యాన్ని కేంద్రం చేయలేదు. అప్పటికే ప్రతిపక్షాలు పార్లమెంటును పూర్తిగా స్తంభింపచేస్తుండటంతో విధిలేక ఆ బిల్లుల్ని వాయిదా వేసుకుంది. అయితే ఈ ప్రమాదం తప్పిపోలేదనీ, జనవరిలో జరిగే రెండో విడత శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లుల్ని ఆమోదింపచేసుకుంటారని ప్రతిపక్షాలు హెచ్చరిస్తున్నాయి. ఆయా బిల్లుల వల్ల నష్టపోయే ప్రజానీకంతో క్షేత్రస్థాయిలో

# కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం

**మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చౌహాన్ యావత్ భారత జాతికి,సైన్యానికి వెంటనే క్షమాపణ చెప్పాలి**

**డాక్టర్ వన్నాల వెంకట రమణ**

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు :

భారతీయ జనతా పార్టీ కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత ఆధ్వర్యములో కాశిబుగ్గ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అదితిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని మాట్లాడుతూలి :ఆపరేషన్ సింధూర్ జరిగి సంవత్సరం కూడా కాకముందే కాంగ్రెస్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చౌహాన్ ఆపరేషన్ సింధూర్ తొలి రోజే మనం ఓడిపోయాం అని ప్రకటించడం సిగ్గు మాలిన వ్యాఖ్యలు అన్నారు. ఈ కాంగ్రెస్ మేధావి ప్రకటన యావత్ భారత ప్రజలను మరియు సైనిక చర్యల పట్ల చులకన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీనే చెపించడం జరిగింది. బంగ్లాదేశ్ చొరబాటు దారుల పట్ల ఉదాసీనత, కాశ్మీర్ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల పట్ల ఉదార స్వభావం,ఎస్ ఐ ఆర్ తో ఎలక్షన్ కమిషన్ దొంగ ఓట్ల







ఏరివేత పట్ల వ్యతిరేకత లాంటి నినాదాలు ఎత్తుకున్న కాంగ్రెస్ ను భారతదేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని మూడు రాష్ట్రాలకే పరిమితం చేసిన మాట వాస్తవం. ఇలాంటి దగకోరు వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చౌహాన్ ను యావత్ భారత జాతికి మరియు సైన్యానికి వెంటనే క్షమాపణలు చెప్పాలి లేని పక్షంలో ఇలాంటి కాంగ్రెస్ దేశ ద్రోహులను దేశ బహిష్కరణ చేయాలని తీవ్రంగా ఖండించారు . ఈ కార్యక్రమంలో రత్నం సతీష్ షా, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, ఉపాధ్యక్షులు రఘునారెడ్డి ఎరుకల , జిల్లా కోశాధికారి కుచన క్రాంతి , జిల్లా కోపరేటివ్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ , జిల్లా నాయకులు సిద్దోజు శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు రాకేష్ , చొల్లేటి రాఘవాచారి,మండల నాయకులు మడిపెల్లి నాగరాజు, అల్లి అజయ్ , ప్రభాకర్ ముచ్చర్ల , రవిరాం , చింతమూరి రాము , ప్రణవ్ , శివ , నవజీవన్ , వెయిగండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల
# ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మురళి నాయక్







కేసముద్రం,మహబూబాబాద్,ప్రతినిధి,డిసెంబర్.19,తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీలోని ఎం కె ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు ఎమ్మెల్యే మురళి నాయక్,ఏఎంసీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గ్రామాలన్ని అస్తవ్యస్తంగా మారాయని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా గ్రామాల అభివృద్ధి ఉందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు అప్పుల పాలయ్యారని ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ కుటుంబం కేవలం వారి ఆర్థిక బలోపేతం చేసుకున్నారు తప్ప గ్రామాలను అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు ప్రస్తుతం రేవంత్ సర్కార్ గెలిచిన సర్పంచ్లను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు గెలిచిన సర్పంచులు గ్రామానికి సేవకుడిగా పనిచేసే ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. రానున్న ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ శ్రేణులు అంత ఐక్యమతంగా ఉండి నియోజకవర్గంలో అన్ని స్థానాలు కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించి ఆదర్శ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు గ్రామాల అభివృద్ధికై సర్పంచులు యాక్షన్ ప్లాన్ తీసుకొని తన వద్దకు రావాలని కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గం ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు... అనంతరం కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్లకు శాలువాతో సత్కరించి సన్మానించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, పిసిసి మెంబర్ దశ్రు నాయక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, ఓలం రమేష్, ఎండీ ఆయుబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి, కాకి విజయ, నారాయణ రెడ్డి,వీరన్న మాజీ ఎంపీపీ మల్సూర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు పోలేపాక నాగరాజు,దామరకొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,తోట వెంకన్న, మిట్టగడుపుల యాకూబ్, సర్పంచులు, ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రఖ్యాత శిల్పి రామ్ సుతార్ కన్నుమూత

హైదరాబాద్, : ప్రఖ్యాత భారత శిల్పి రామ్ వాంజీ సుతార్ కన్నుమూశారు. ఉత్తరప్రదేశ్ నోయిడాలోని కుమారుడి నివాసంలో ఆయన తుది శ్వాస విడిచారు. 1925 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని గోందూర్‌లో ఆయన జన్మించారు. రామ్ సుతార్‌ను 1999లో పద్మశ్రీ, 2016లో పద్మభూషణ్ పురస్కారాలు వరించాయి. గుజరాత్‌లోని నర్మదా జిల్లాలోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ(వల్లభాయ్ పటేల్),హైదరాబాద్‌లోని 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, బెంగళూరు విమానాశ్రయంలోని 'కెంపె గౌడ' విగ్రహాలను రామ్ సుతార్ రూపొందించారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్దే లక్ష్యం

**చిన్న వడ్డేపల్లి చెరువులో ఉచిత చేప పిల్లల వదిలిన మంత్రి కొండా సురేఖ**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు :మత్స్యకారుల ఆర్థికాభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,మత్స్య కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. మట్టేవాడ పరిధిలోని చిన్న వడ్డెపల్లి చెరువులో శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అటవీ, దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మూడు రకాల 60 వేల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ మట్టేవాడ వారి పరిధిలోని చిన్న వడ్డేపల్లిలో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కార్మికులకు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ చిన్న వడ్డేపల్లి చెరువులో 80 నుంచి 100 మీల్లి మీటర్ల పరిమాణం గల చేపలను పంపిణీ చేయడం జరిగిందని, ఈ చేపలను ఎలాంటి ఖర్చు లేకుండా ప్రకృతి ప్రసాదించిన నాచును ఆహారంగా తీసుకుంటూ వాటి పరిమాణం పెరిగే కొద్ది మత్స్యకారులు మార్కెట్ ద్వారా అధిక లాభాలతో వారి జీవన ఉపాధి మెరుగు పరుచుకోవాలనే లక్ష్యంగా ఈ చేప పిల్లలను వదలడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా వారి కుటుంబాలను ఆర్థిక భరోసా ఇస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, ఆర్డీవో సుమ, ఫిషరీష్ ఏడి శ్రీపతి, తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత కార్పొరేటర్, మచ్చ పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్‌కార్డు లాటరీ ప్రోగ్రామ్ నిలిపివేత

మొదటి పేజి తరువాయి

శాశ్వత నివాస హోదా పొందాడని విచారణలో వెల్లడైంది. బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోగా, తొమ్మిది మంది గాయపడ్డారుఅలాగే ఒక ఎంఐటీ ప్రొఫెసర్ కూడా ఈ నిందితుడి చేతిలో హతమయ్యారు. గురువారం సాయంత్రం నిందితుడు తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ స్పందిస్తూ.. ఇలాంటి దుర్మార్గులను దేశంలోకి అనుమతించకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ట్రంప్ ఆదేశాల మేరకు వీసా లాటరీ ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ఆమె ప్రకటించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి**
**ప్రమాదాల నివారణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ (డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ- డీ.ఆర్.ఎస్.సీ) సమావేశం**




హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం (డిస్ట్రిక్ రోడ్ సేఫ్టీ కమిటీ- డి ఆర్ ఎస్ సి ) నిర్వహించారుఈ సమావేశంలో జిల్లాలో సంవత్సరం నుండి తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు, ప్రమాదాల నివారణకు సైన్ బోర్డులు ఏర్పాటు చేశారా, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు, ఎన్ హెచ్ హైవేపై ఎన్ని పెట్రోలింగ్ వెహికల్స్ అందుబాటులో ఉన్నాయి, ఇప్పటివరకు ఎన్ని ఓవర్ లోడ్ వాహనాలపై కేసులు నమోదు చేశారు, ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేస్తున్నారా, తదితర రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న హసన్పర్తి, ఇతర ప్రాంతాలు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ ను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్, విద్యుత్ దీపాలు, తదితర ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రమాద స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల బస్సులు రోడ్డు భద్రత ప్రమాణాలు కలిగి ఉన్నాయా లేదా అని రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. వాహనాల ఓవర్ లోడ్, పాఠశాలల బస్సుల తనిఖీల నివేదికను అందజేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మేడారం జాతర సమీపిస్తున్న దృష్ట్యా రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని, నగర పరిధిలోనూ మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై పశువులు సంచరించకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణం, రోడ్డు భద్రత ఏర్పాట్ల గురించి ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జాతీయ రహదారుల గురించి ఎన్ హెచ్ ఎ ఐ మేనేజర్ లింగయ్య వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, ఎంవిఐ రమేష్ రాథోడ్, ఆర్టీసీ డిఎం ధరం సింగ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి, వివిధ శాఖల అధికారులు,కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## సీనియర్ పాత్రికేయులు
# రాముకు పరామర్శ


**- బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



పాలేరు ఆర్సీ, 19డిసెంబర్ ( తరంగాలు) : మూడు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాలుకు సంబంధించి శస్త్ర చికిత్స విజయవంతం గా పూర్తి చేసుకొని, కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న వెలుగు దినపత్రిక విలేకరి అంతోటి రాము ను శుక్రవారం బీజేపీ జిల్లా నాయకుడు, 8వవార్డు మెంబర్ గుండా ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాము త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఇటీవల 8వ వార్డు నుంచి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న క్రమంలో ఎన్నికల సంబధిత విషయాలు, వార్డు సంబధిత సమస్యలు, కూసుమంచి పట్టణం సమస్యలు, పరిష్కార మార్గాలు చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దామళ్ల కోటి, అడపా శివ, మహమ్మద్ తాహిర్ హుస్సేన్, మండల బీజేపీ నాయకులు పొన్నం ఉపేందర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## కట్ర్యాల గ్రామం నుంచి వంద పడకల
# ఆసుపత్రిని తరలిస్తే ఊరుకునేదే లేదు

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు: వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామం ఉప్పరపల్లి క్రాస్ వద్ద నిర్మించ తలపెట్టిన వంద పడకల ఆసుపత్రిని వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రానికి తరలిస్తే ఊరుకునేది లేదని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను హెచ్చరించారు. మూడు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని నియోజకవర్గ కేంద్రం వర్ధన్నపేటకు తరలించడం ద్వారా మూడు మండలాలకు చెందిన గ్రామాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని దానిని గుర్తుంచుకొని ఎక్కడైతే వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారో అక్కడే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తగిలిందని ఇప్పటికైనా ఆ పార్టీ బుద్ధి తెచ్చుకొని నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య, విద్య అందించడం కోసం ప్రజలకు అనువైన సౌకర్యాలను కల్పించడం కోసం పని చేస్తే బాగా ఉంటుందని మహేందర్ రెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం లోని గ్రామాలకు ఎటువంటి అభివృద్ధి చేపట్టని రాష్ట్ర ప్రభుత్వం,ఎమ్మెల్యే ఖాళీ శంకుస్థాపనలతో కాలయాపన చేస్తూ కాంగ్రెస్ నేతల జేబులు నింపుకోవడం కోసం కొన్ని మాఫియాలను పెంచుకుంటూ పోతూ వారి స్వలాభం కోసం వారి కుటుంబ స్వలాభం కోసం పనిచేస్తున్నారని అది గమనించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మరియు ఎమ్మెల్యేకి గట్టిగా బుద్ధి చెప్పారనేది వర్ధన్నపేట నియోజకవర్గంలో నిరూపణ జరిగిందని అని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని మేజర్ గ్రామపంచాయతీలు అయిన పంతిని .కట్ర్యాల. గ్రామాల్లో భారతీయ పార్టీ జెండా ఎగరవేసిందని అలాగే కక్కిరాలపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఉపసర్పంచ్ చేజిక్కించుకోవడం జరిగిందని ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా చేయడం కడారి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇవ్వడం జరిగిందని దీన్ని ఆలోచించి ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బుద్ధి తెచ్చుకోవాలని గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప్పరపల్లి గ్రామం లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఉనికి లేకుండా ప్రతిపక్షాలు పనిచేశాయని ఈ విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్ల ప్రజలు అధికార పార్టీకి గట్టి బుద్ధి చెప్పారని కావున ప్రజలకు అవసరమైన పనులను అతి త్వరలో చేపట్టి వారికి అవసరమైన అన్ని విధాల విద్య వైద్య నీటి సౌకర్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి రావలసిన దేవాదుల నీరు ఇప్పటికీ తేకపోవడం ఎంత విడ్డూరంగా ఉంది అంటే ఇచ్చిన హామీలను మరిచిపోయి నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని ప్రజలకు న్యాయం చేయకపోతే నిత్యం ప్రభుత్వం ప్రజల వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని ప్రజల సహకారంతో ఉప్పరపల్లి క్రాస్ వద్ద నిర్మించ తలపెట్టిన 100 పడకల ఆసుపత్రిని తరలిస్తే పెద్ద ఉద్యమాన్నిగా నిర్మించి గట్టిగా బుద్ధి చెప్తామని వచ్చే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా చేస్తామని మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆయిల్ ఫామ్ సాగులో నిర్దేశించిన ప్రగతిని సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 19,తరంగాలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ ఫామ్ విస్తరణ (ఆయిల్ పామ్ సాగు) పథకంను జిల్లాలో సకాలంలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన 4250 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన మరియు వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులను గుర్తించి ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించడం తో పాటు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలపై అవగాహన కల్పించి సాగుకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారుప్రతి క్లస్టర్‌లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి తమకు నిర్దేశించిన 35 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలన్నారుమండలాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు లాభాలను రైతులకు వివరించి, సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారురైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియసాగుదారులకు సకాలంలో ఎరువులు అందేలా చూడటం, ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 22 నుండి మొబైల్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేయాలని నిర్ణయించినదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారుపట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్‌తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని,వీరు ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ (పి పి బీ) నంబర్‌ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్, పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని తమ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ని వెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారసాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 0-1 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1 వాయిదాలో తీసుకోవాలని, 1-5 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని, 5-20 ఎకరాలవరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారవ్యవసాయ శాస్త్రవేత్తలు రెకమెండ్ చేసిన ఎరువులుకాగా,సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్టంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో (ఎలిజిబుల్ బాగ్స్) యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలిపారఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలియజేసారయూరియా బుక్ చేసుకున్న రైతులు జిల్లా లో ఎ ఎరువుల దుకాణం లో ఐనా యూరియా బస్తాలు కొనుగోలు చేయ వచ్చునని అన్నాంఈ నేపథ్యంలో మండల మరియు క్లస్టర్ స్థాయి వ్యవసాయ అధికారులకు యాప్ వినియోగంపై అవగాహన మరియు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ రావు, ఆయిల్ పామ్ కంపెనీ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# శీర్షిక ప్రకృతి

నిర్మలమైన మనసుతో చూడు
ప్రకృతి మాట్లాడుతుంది
గాలితో కలసి నాట్యం చేస్తు
పాటలే పాడుతుంది
కాలాన్నే మైమరిపిస్తుతోంది
మన తీపి జ్ఞాపకాలను తట్టిలేపుతుంది
కాని మన స్వార్థ కార్యకలాపాల వల్ల
ప్రకృతి వైపరీత్యాలకు కారణమవుతున్నాం
తరుముకొస్తున్న ప్రళయాన్ని
ముంచుకొస్తున్న విలయాన్ని
కనిపెట్ట లేక పోతున్నాం
ప్రకృతి ఆరాధనే మన బ్రతుకుబాటకు పూలబాట
కాబట్టి మొక్కలు నాటుతు పకృతిని కాపాడుకుంటూ
సంతోష సిరుల ప్రకృతితో కలసి సాగుదాం
రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణా రాష్ట్రం
చరవాణి 9347042218

## కాంగ్రెస్ పార్టీకి షాక్ బీఆర్ఎస్
# గూటికి మల్లాడి వీరారెడ్డి



చెన్నారావుపేట డిసెంబర్ 19 తరంగాలు

నమ్మిన పార్టీలో గుర్తింపు లభించడం లేదన్న అసంతృప్తితో చెన్నారావుపేట మండలానికి చెందిన కీలక నేత కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు. అమీనాబాద్‌కు చెందిన సొసైటీ డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, తన పాత గూడైన బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించినా, తన పనితనాన్ని కాంగ్రెస్ నాయకత్వం గుర్తించడం లేదని వీరారెడ్డి ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో వీరారెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు గులాబీ కండువా కప్పి సుదర్శన్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఇది తన సొంత గూడని, ఇక్కడే తనకు సరైన గౌరవం దక్కుతుందని వీరారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల ఎన్నికల కన్వీనర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ మండల నాయకులు పాల్గొన్నారు.

# మోంథా తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం,సన్న బియ్యం పంపిణీ

**మంత్రి కొండా సురేఖ**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు : వరంగల్ నగరంలోమోంథా తుఫాను బాధితులకు రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ, శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి ఆర్థిక సహాయం,సన్న బియ్యం పంపిణీ చేశారుమొంథా తుఫాను వల్ల నష్టపోయిన వరంగల్ నగరంలోని లోతట్టు ప్రాంతాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించుటకు ఒక్కొక్క కుటుంబానికి 15 వేల నగదు, తో పాటు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 1620 హౌసెస్ కి 293.40 క్వింటల్లా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది.నష్టపోయిన కుటుంబాలకు ఒక కుటుంబానికి 15000 రూపాయలను వారి వ్యక్తిగత ఖాతా ద్వారా జమ చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.ఇందులో భాగంగా వరంగల్ నగరంలోని శుక్రవారం ఎన్టీఆర్ నగర్, ఎన్ ఎన్ నగర్, అబ్బనీకుంట, బాధితులకు అటవీ దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, వారు పేర్కొన్నార ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అండగా ఉండాలని సూచించారుఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ కార్పొరేటర్లు చింతాకుల అనిల్, పల్లం పద్మ రవి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# రామిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**రామిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు**



**ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 19 తరంగాలు :** కూసుమంచి మండల నాయకులు యడవల్లి రామిరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రామిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. నేడు అనగా శనివారం ఉదయం 09.00గంటలకు వారి స్వగృహం పాలేరు లో అంత్యక్రియలు నిర్వహించనున్నారని, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల**

**రోప్ వే నిర్మాణ పనులు నాణ్యతతో డిసెంబర్ 2026 నాటికి పూర్తి**

**నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి**

**మంచుకొండ క్రింద 29 చెరువులు నింపే పనులను మార్చి 2026 నాటికి పూర్తి**

**సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రీబ్యూటరీ కెనాల్ పనులపై ప్రత్యేక దృష్టి**





ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 19 తరంగాలు : నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షించారు. ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హెూటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రీబ్యూనల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు ప్రస్తుతానికి 20 శాతం పని జరిగిందని, రోప్ వే లో వాడే మేటిరియల్ తయారీ దశలో ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించాలని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 2025 లో భూమి అప్పగించినందున 15 నెలలో అగ్రిమెంట్ ప్రకారం డిసెంబర్ 2026 వరకు పనులు పూర్తి కావాలని అన్నారు. శిల్పారామం నిర్మాణానికి 5 ఎకరాల 2 గుంటల భూమి కేటాయించామని అన్నారు. పార్క్ స్థలంలో 22 గుంటల భూమి గేట్ ఏర్పాటు అవసరం ఉందని, దీనికి ప్రత్యామ్నాయ భూ కేటాయింపు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు 3 బ్లాక్ లలో, గర్ల్స్ హాస్టల్, ప్రిన్సిపాల్ భవనం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టాలని, వీటిని జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 49 శాతం మున్నెరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, నాగార్జున సాగర్ కాల్వ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు ప్రాధాన్యత ప్రకారం మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 66 కోట్లతో మంజూరు చేసిన పనులు ఎటువంటి గ్యాప్స్ లేకుండా మార్చి 2026 నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలని అన్నారు. మంచుకొండ రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎన్.ఎస్.పి. భూముల బదలాయింపు, డ్రైయిన్ నిర్మాణ డిజైన్ ఆమోదం పనులు రాబోయే కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించేలా చూడాలని నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో విజ్ఞప్తి చేశారు. పాలేరు లింకు కెనాల్ కు నీరు వచ్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13,14, 15,16 పనులు జరగాలని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించి 9 నెలలో పూర్తి చేయాలని, అదే సమయంలో ప్యాకేజీ 16 పాలేరు లింక్ కెనాల్ పెండింగ్ 4 కిమి పనులు, ప్యాకేజీ 13, 14 అటవీ క్లియరెన్స్ సాధించి ఆ పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం 101 కిలో మీటర్ల వరకు డిస్ట్రీబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కోట్ల రూపాయలు సీతారాం ఎత్తిపోతల పథకం క్రింద ఖర్చు చేశామని, డబ్బులు వృధా కాకుండా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో మార్కెట్ చుట్టూ 4 లైన్ రోడ్డు ఉండాలని, మార్కెట్ యార్డులో విస్తరణ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, షెడ్డుల నిర్మాణం ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్ చుట్టు ఆక్రమణలను తొలగించి ప్రజలకు పరిహారం అందేలా చూడాలని అన్నారు. అకాల వర్షం కురిసిన మిర్చి బస్తాలు తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రఘునాథపాలెంలో చేపట్టిన స్వామి నారాయణ విద్యాసంస్థలు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని మంత్రి కోరారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ భూమి అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భూములకు ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖిల్లా రోప్ వే నిర్మాణం పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, పర్యాటక ప్రాంతంగా రోజుకు కొన్ని వేల మంది ఖిల్లాను సందర్శిస్తారని, కేబుల్ స్ట్రెంత్, బేస్మెంట్ దృఢంగా ఉండాలని, పనులను థర్డ్ పార్టీతో ఆడిట్ చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి బిల్లులు సమర్పించిన 24 గంటల వ్యవధిలో క్లియర్ చేస్తున్నామని, నిధుల కొరత లేనందున ఏజెన్సీలో నిర్మాణ పనులను నాణ్యతతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వైద్య కళాశాల నిర్మాణంలో బాయ్స్ హాస్టల్ కోసం 30 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3 కోట్లు, ఇతర నిర్మాణాలలో ఉన్న కొన్ని మార్పుల కోసం మంజూరు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# అద్భుతమైన ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చేది యోగ

**డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన**

**దినోత్సవాన్ని విజయవంతం చేయండి**

**డిసెంబర్ 21న జిల్లా పరిషత్ లో**

**ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు**

**ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ**




ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 19 తరంగాలు : ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అద్భుతమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. డిసెంబర్ 21 సంవత్సరంలో అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన, సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని, ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్తృతంగా చాటి చెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శుద్ధమవుతాయి, జీవితం పట్ల దృష్టికోణం మారుతుందన్నారు. డిసెంబర్ 21న అనేక సంస్థలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. నిజమైన శాంతి బయట కాదు మన అంతరంగంలోనే ఉందన్నారు. ధ్యానం మనకు ఆ అంతరంగ శాంతిని చేరువ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవన భాగంగా మార్చుకుంటే ఆరోగ్యవంతమైన, శాంతియుతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కో-కన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారాములు, రామచంద్ర మిషన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతాంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఒక గ్రామంలో ఎంత మంది అధికారులు ఉంటారో తెలుసా

**ఇప్పుడైనా తెలుసుకోండి**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : బి.అప్పారావుఒక గ్రామంలో ఎంతమంది అధికారులు ఉంటారో ఇప్పటికైనా ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఓట్లు వేసి చేతులు దులుపుకుంటే మీ పని అయిపోయినట్టుఅధికారులు ఉంటారు అనేది తెలుసుకోవాలి. ఇప్పుడు చూద్దాం!సర్పంచ్ 1 ఉప సర్పంచ్ 1 వార్డ్ సభ్యులు 12 యం.పి.టి.సి 1 కారోబర్ 1 కార్యదర్శి 1 వి.ఆర్.ఓ 1 వి.ఆర్.ఏ 1 డిజిటల్ అసిస్టెంట్ 1 ఇంజనీరింగ్ అసిస్టెంట్ 1సర్వేయర్ 1ఏ.ఎన్.యం 1 టీచర్లు 8 షకిదర్(నీటిపారుదల) 1 లైన్ మెన్ 1 హెల్పర్ 1 వి.సి.ఓ(సాక్షరభారతి) 2 వేటర్నిటీ అసిస్టెంట్ 1 మహిళ పోలీస్ ఆపిసర్ 1 ఫీల్డ్ అసిస్టెంట్ 1 ఏఈఓ అసిస్టెంట్(అగ్రి)1 ఆర్టికాల్చర్ (నర్సరీ) 1 సుంకరులు(సపాయి) 2 ఐకేపీ అధ్యక్షులు 2 ఆశా వర్కర్స్ 2 ఐకేపీ యనిమేనేటర్(సి.ఏ) 2 వాటర్ మెన్ 1 రేషన్ షాప్ డీలర్ 2 విద్యావాలంటీర్స్ 1 (మధ్యాన భోజనం) వీళ్ళంతా ప్రతి రోజు గ్రామ సచివాలయం లో సంతకాలు పెట్టి, వారి విధుల్లోకి పోవాలి, కానీ ఎన్ని గ్రామలల్లో జరుగుతుంది? వీళ్ల ఫోన్ నంబర్లు గ్రామం లో ఎంత మంది వద్ద వున్నవి? ఏ టైం లో ఉంటారు? వీళ్ళతో పని ఉంటే ఎవర్ని సంప్రదించాలి? ఏ పని కి ఎవర్ని సంప్రదించాలో గ్రామ పంచాయితీ లో సిటిజన్ పట్టికలు ఉన్నాయా? దరఖాస్తు చేసిన తర్వాత ఎన్ని రోజుల్లో పని పూర్తి అవుతుందో తెలిపే సిటిజెన్ చార్ట్ లు ఉన్నాయా? ఇక పొతే దేశానికీ పట్టు కొమ్మలు గ్రామాలని అంటారు.కానీ ఇన్ని శాఖలు(ఇంకా ఉన్నాయి కావచ్చు) ఎన్ని కొమ్మలు(శాఖలు) ప్రతి రోజు పని చేస్తున్నవి? దాదాపు 50 మందికి పైగా ప్రభుత్వ సిబ్బంది ఉంటారని తెలుసా? ఎంత మందికి అందుబాటు లో ఉంటున్నారు? వారి అందరిని మనం మానవ హక్కుల సంఘం ద్వారా కలిసి దారిలో పెట్టాల్సిన అవశ్యకత ఎంతైన ఉంది.

# యూరియా బుకింగ్ యాప్ పట్ల రైతులకు అవగాహన.

**- గ్రామాలలో రైతులకు వివరించిన వ్యవసాయ శాఖ అధికారిణి రామడుగు వాణి.**

పాలేరు ఆర్సీ, 19డిసెంబర్ (తరంగాలు) : యూరియా బుకింగ్ యాప్ పట్ల మండలంలోని రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని నేలపట్ల, పెరికసింగారం గ్రామాలలో రైతులకు యాప్ పనివిధానంపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ..సోమవారం నుండి అన్ని ఎరువుల దుకాణాలలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరుగుతాయని, రైతులు ఆండ్రాయిడ్ మొబైల్లో గూగుల్ ప్లే స్టోర్ లో యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, మండలంలో యూరియా అందుబాటులో ఉన్న దుకాణాల ద్వారా బుక్ చేసుకుని యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వారు వేసిన పంటను బట్టి ఎకరాకు సరిపడ మోతాదు ద్వారా యూరియా అందించబడుతుందని, ఎకరం లోపు రైతులకు ఒకేసారి ఇవ్వబడుతుందని, ఐదు ఎకరాల లోపు రైతులకు రెండు దఫాలలో యూరియా అందించబడుతుందన్నారు. 5 నుండి 20 ఎకరాలలో రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల పైబడిన రైతులకు నాలుగు దఫాలలో యూరియా అందించబడుతుందని, ప్రతి దఫాకు 15 రోజుల వ్యవధి ఉంటుందని తెలియజేశారు. ఏదైనా కారణం వల్ల రైతులు యూరియా బుక్ చేసుకున్న 24 గంటల్లోపు యూరియా తీసుకోనట్లయితే వారి బుకింగ్ క్యాన్సిల్ అవుతుందని, మరల వారు 24 గంటల తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ వినియోగ విషయంలో రైతులు ఎటువంటి ఇబ్బంది పడనవసరం లేదని, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతులకు యూరియా బుకింగ్ లో సహాయపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, సాయిరాం, వంశీ, నవీన్, రవికుమార్, రవీందర్, సౌమ్య, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు. అనంతరం ఇదే కార్యక్రమాన్ని మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు నాయకన్ గూడెం, కిష్టాపురం, పాలేరు, చేగొమ్మ, జీళ్ళచెరువు, పోచారం గ్రామాలలో నిర్వహించినట్లు ఏవో తెలిపారు.

తరంగాలు
శనివారం 20 డిసెంబర్ 2025

# డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి-వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణ పై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ వీడియో సమావేశం**





ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 19 తరంగాలు : డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో ఎన్డిఎంఏ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు వీడియో సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ లు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్., ఎన్డిఎంఏ అధికారులు జిల్లాలలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు జరిగి నప్పుడు స్పందించాల్సిన తీరుపై ముందస్తుగా జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ తరచూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఆకస్మికంగా తక్కువ సమయం లో కురిసే భారీ వర్షాలతో వచ్చే వరదల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నా యని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు మెరుగైన పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని అన్నారు. పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో పాటించాల్సిన పద్ధతుల ఎస్.ఓ.పి. తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి పరిశ్రమ నందు డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఆర్టిఓ వెంకటరమణ, డిఈఓ చైతన్య జైని, మునిసిపల్ ఎస్ఇ రంజిత్, పోలీస్, ఫైర్, పరిశ్రమలు, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# బీపీఈడీ కళాశాల, పీజి కళాశాలకు గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు

**పి డి ఎస్ యు ఖమ్మం**




ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 19 తరంగాలు : శుక్రవారం పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బిపి ఈడి కళాశాల పేజీ కళాశాలకు గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి. మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గల పీజీ కళాశాల, బీపీడీ కళాశాల లో విద్యను అభ్యసించే విద్యార్థినిలకు హాస్టల్ వసతి లేకపోవడం వల్ల వారు వివిధ ప్రాంతాలలో హాస్టల్లో నుండి వచ్చుటకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు పీజీ, బి పి డి కళాశాలలో సుమారు 100 మంది విద్యార్థినీలు విద్యనభ్యసిస్తున్నారు. వారు వివిధ హాస్టల్ నుండి వచ్చే క్రమంలో వారు అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారు ఉదాహరణకి రైల్వే స్టేషన్ దగ్గర గల ఎస్సీ హాస్టల్ నుండి వారు ఎన్టీఆర్ సర్కిల్ వరకు బస్సులు దొరకని సందర్భంలో రోడ్డు వెంట నడుచుకుంటూ వస్తున్నప్పుడు వారిని తాగుబోతులు కొంతమంది ఆకతాయిలు అల్లర్లు చేస్తున్నారు అంతేకాకుండా వారు తెల్లవారుజామున 5 గంటలకి కాలేజీ ఉంటుంది కాబట్టి అంత ఉదయం పూట ఆడపిల్లలు వివిధ ప్రాంతాల నుండి వచ్చుటకు రవాణా సదుపాయం లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అందువలన పీజీ కళాశాలలో గల ప్రాంతంలోనే లేడీస్ హాస్టల్ నిర్మాణం అయినట్లయితే వారికి అన్ని విధాల సౌకర్యవంతంగా ఉంటుంది కావున ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్లి పీజీ కళాశాలలో విద్యార్థినిలకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను విషయాన్ని పరిణయం తీసుకొని పరిష్కరించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గాంధీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి రాము డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ



హైదరాబాద్, డిసెంబర్ 19 : రెండేళ్ల పాలనలోనే ప్రజాప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నేత ృత్వంలో తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ సమాచార పౌర సం బంధాల శాఖ, మీడియా అకాడమీ కలిసి ప్రజాసంబంధాల అధికారులతో శుక్రవారం నాంపల్లిలో నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ మాసపత్రిక ప్రత్యేక సంచికను మంత్రి విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఏ మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారో, ఆ మార్పును కేవలం రెండేళ్లలోనే ప్రజల కళ్ల ముందే నిలబెట్టామని తెలిపారుప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివ ృద్ధి–, సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నామని తెలిపా రు. సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. ప్రతి రంగంలో ప్రజాప్రభుత్వం తీసుకున్న నిర?యాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయన్నారు. అయి తే, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సిన ప్రజాసంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారుప్రస్తుత మీడియా మార్పులకు అనుగుణంగా ప్రిం ట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియా సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించా రు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన డీపీఆర్వోలను నియమించాలని, ఇతర విభాగాల్లో ఉన్నవారి డిప్యూటేషన్లను రద్దు చేయాలన్నారు. అర్హులైన ఉద్యోగులకు ఉద్యోగోన్న తులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఐ అండ్‌పీఆర్ కమి షనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీని వాస్‌రెడ్డి, ఐడీసీ చైర్మన్ మువ్వ విజయబా బు, ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, సీఎం సీపీఆర్వో జీ మల్సూర్ తదితరులు పాల్గొన్నారుతెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలితెలంగాణ ఉద్యమకారులకు – 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల సంఘం విజ్ఞ ప్తి చేసింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అములు చేయాలని కోరింది. శుక్రవారం మంత్రి పొంగులేటిని ఉద్య మ కారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి నేత ృత్వంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటి స్థలం తో పాటు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చాలని కో రారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బొమ్మెర స్టాలిన్, బోరెల్లి సురేష్, నక్క మహేష్, జోగు గణేష్ , మీసాల మహే ష్, క ృష? తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఆచార్యుల విలువిద్య పోటీలకు టెక్నికల్ ఆఫీషియల్ గా ఆర్చరీ కోచ్ వడ్లకొండ కపిల్ గౌడ్




వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు : గాంధారి జాతీయ స్థాయి ఆచార్యుల విలువిద్య పోటీలు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో జరుగుతున్నటువంటి 45వ జాతీయస్థాయి సీనియర్ చాంపియన్స్ టెక్నికల్ అఫీషియల్ గా వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఆర్చరీ కోచ్ వడ్లకొండ కపిల్ ఎంపికయ్యారు. ఈ సందరరేగా తన నియామకానికి సహకరించిన రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం ప్రోత్సాహంతో ఎన్నికవ్వడం జరిగిందని అందుకు వారికి ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలియజేశారు.

## మ ృతురాలి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

హైదరాబాద్, డిసెంబర్ 19(విజయక్రాంతి):‘ఆస్ట్రేలియా, అమెరికాల్లో విఫలమై న ఈఎన్టీ శస్త్రచికిత్సల అనంతరం, బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో డాక్టర్ విషు? స్వరూప్‌రెడ్డి నేత ృత్వంలో ఇద్దరు రోగులకు విజయవంతంగా చికిత్స నిర్వహించి ‘అధునాతన ఈఎన్టీ, ముఖ ప్లాస్టిక్ సర్జరీలతో అం తర్జాతీయ గమ్యస్థానంగా అవతరించింది. ఆస్ట్రేలియా, అమెరికా నుంచి వచ్చిన ఇద్దరు రోగులకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఈఎన్టీ సమస్యలకు బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి, చీఫ్ కన్సల్టెంట్ ఈఎన్టీ, ఫేషియల్ ప్లాస్టిక్ సర్జన్, కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ డాక్టర్ ఎన్. విషు? స్వరూప్ రెడ్డి, ఎంఎస్ (ఈఎన్టీ), ఎఫ్ఆర్సిఎస్ (ఎడిన్బర్గ్), ఎఫ్ఆర్సిఎస్ (ఐర్లాండ్), డిఎల్ఓఆర్సీఎస్ (ఇంగ్లాండ్) నేత ృత్వంలో నిపుణుల వైద్య బ ృందం విజయవంతంగా చికిత్స అందించిందిమొదటి రోగి ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌కు చెందిన 35 ఏళ్ల సైబర్ సెక్యూరిటీ నిపుణుడు. స్వదేశంలో ఇప్పటికే రెండు సార్లు ముక్కు శస్త్రచికిత్సలు చేసినప్పటికీ అవి విఫలమవడంతో ఆయనకు తీవ్రమైన సాడిల్ నోస్ వైకల్యం ఏర్పడింది. దీంతో పాటు దీరకాలంగా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నాడు.

# 20 నుంచి ‘యూరియా బుకింగ్ యాప్’ ప్రారంభం





జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 19,(తరంగాలు):

రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా చేసేందుకు, సమయానికి అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించనున్నారు. ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడింది. యూరియా బుకింగ్ సుయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది. దీనివల్ల అవకతవకలకు తావుండదు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల డీలర్స్ ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉంది. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది. ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు, ఆర్ ఓ యఫ్ ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని రైతులు (సంబంధితఎ ఈ ఓ ను సంప్రదించడం ద్వారా), కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది. రైతులు మీ యొక్క పంట నమోదు కూడా ఇందులో పొందుపరుచుకొనే అవకాశం ఉందని, ఆ యొక్క సమాచారం తదుపరి పంట కొనుగోలు చేసే సమయాన పయోగపడుతుంది కాబట్టి జాగ్రత్త గా నమోదు చేసుకోవాలి. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుంది. ఈ కార్యక్రమం లోఎమ్ ఆరో ఓ, ఎంపీడీఓ, ఎ ఓ, ఎ ఈ ఓ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా లోడీ సాంఘిక సేవా సంస్థ

**నిత్యవసర సరుకులు కోల్పోయిన నిరాశ్రయులకు కిరాణా సరుకులు,బియ్యము, దుస్తులు, బెడ్ షీట్స్, టవల్స్ అందజేత**

**దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి**



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు : మొంధా తుఫాను బీభత్సవానికి నిరాశ్రయులైన బాధితులకు లోడి సాంఘిక సేవ సంస్థ నిత్యవసర సరుకులు అందజేసి అండగా నిలిచింది. అక్టోబరు 28,29 తేదీలలో సంభవించిన తుఫాను బీభత్సవానికి కొన్ని కాలనీలు జలమయం అయ్యాయి.ఆ కాలనీలో నివసిస్తున్న ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురయ్యారు. వారి నిత్యవసర సరుకులు, బట్టలు ఇతరత్రా సామాన్లు కోల్పోయి నిరాశైలయ్యారు.ఈ విషయం తెలుసుకున్న లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నా రెడ్డి వారి నష్టాన్ని పూడ్చడానికి పలు విధాలుగా సర్వేలు నిర్వహించి ఎవరైతే ఉన్నారో వారికి తగిన సహాయం అందించడానికి ధర్మదాతలను వెతుకుతూ వారి సహకారంతో గత పది రోజులుగా అనగా డిసెంబర్ 10 వ తారీఖు నుండి నేటి వరకు అనేక కాలనీలో ఉన్నటువంటి నిరాశ్రయులకు కిరాణా సరుకులు,బియ్యము, దుస్తులు, బెడ్ షీట్స్, టవల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికిధర్మదాతలుగా మనోజ్ యూనిదాస్ స్పెయిన్,నెక్ట్స్ కంపెనీ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి తెలిపారు. మొంధా తుఫాను బాధితులకు ఈ సహకారాన్ని ప్రతిరోజు అందించడం జరిగినది అలాగే కొన్ని కాలనీలలో పిల్లల యొక్క చదువుకి సంబంధించిన పుస్తకాలు బ్యాగులు కూడా తడిసిపోయి పనికిరాకుండా ఉన్న సమయంలో వారికి తగిన సహాయం గా నోట్బుక్స్ స్టేషనరీ కూడా అందించడం జరిగినది . ఈ మొత్తాన్ని లోడి సాంఘిక సేవా సంస్థ గత పది రోజులుగా నిరంతరాయంగా కొనసాగిస్తుందన్నారు . ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ధర్మదాతలకు లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు










# ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నాగరాజు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-1, పండ్ల మార్కెట్ రోడ్డు, లక్ష్మీగణపతి కాలనీ, మధురనగర్ కాలనీలలో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు సుమారు 2కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారుఈ సందరరేగా ఆయా డివిజన్ లలో పర్యటించిన ఎమ్మెల్యే నేరుగా ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ప్రతి కాలనీలో అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఇప్పటికే నియోజవర్గంలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,శంకుస్థాపన చేసిన అనతి కాలంలోనే పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గతంలో పలు కాలనీల్లో కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న చాలా కాలనీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తరువాత నియోజకవర్గం ప్రత్యేక అభివృద్ధి జరుగుతున్నదని,రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన అందిస్తామని అన్నారు.ఎనుమాముల గ్రామంలో శివాలయం లింగం మరియు బొడ్రాయి పున ప్రతిష్ట కార్యక్రమం సందరరేగా కొబ్బరి కొట్టి కొట్టి ఎమ్మెల్యే నాగరాజు పనులు ప్రారంభించారు.ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 కాలనీ లో ప్రధాన సమస్యగా ఉన్న స్మశాన వాటిక, రేషన్ షాప్, అంగన్వాడి, ఇంటి నెంబర్, ఇండ్ల పట్టాలు తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.అభివృధి అనేది నిరంతర ప్రకియ ఎవరు అధైర్య పడొద్దు విలీన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనులు చేస్తూ ముందుకు వెళ్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమాలలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.







## వర్ధన్నపేటలోనే 100 పడకల ఆస్పత్రి..!

**అఖిలపక్ష నాయకులకు ఎమ్మెల్యే నాగరాజు హామీ**

**సర్వే చేసి రిపోర్టు సమర్పించాలని ఎమ్మార్వోకు ఆదేశం**

**బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్న నాయకులు**



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు: వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోనే 100 పడకల ఆస్పత్రి కొనసాగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విస్పష్టంగా ప్రకటించారు. శుక్రవారం వర్ధన్నపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే నాగరాజును కలిశారు. వర్ధన్నపేటలో గతంలోనే మంజూరైన 100 పడకల ఆస్పత్రికి వేరే చోటికి తరలిస్తారనే ప్రచారంపై అఖిలపక్ష నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వర్ధన్నపేటలోనే 100 పడకల ఆస్పత్రిని పూర్తి చేయాలని నినదించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలసి ప్రస్తుతమున్న ఆస్పత్రి స్థలంలోనే 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి అవసరమైన స్థలం ఉందని, అక్కడే ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. 100 పడకల ఆస్పత్రిని వర్ధన్నపేట నుంచి వేరే చోటికి తరలిస్తే చుట్టుపక్కల మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడతారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే, తహశీల్దార్ ను పిలిపించి 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి అవసరమైన భూమి లభ్యతపై ఆరా తీశారు. ప్రస్తుతమున్న ఆస్పత్రి స్థలంతో పాటు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి సమీపంలో ఉన్న రామాలయం భూములను సర్వే చేసి 22వ తేదీలోపు తనకు నివేదిక సమర్పించాలని ఎమ్మార్వోను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, 100 పడకల ఆస్పత్రిని వర్ధన్నపేట నుంచి వేరే చోటికి తరలించాలనే ఉద్దేశం తనకు లేదన్నారు. 5 ఎకరాల భూమి ఉంటే వర్ధన్నపేటలోనే 100 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.దీంతోపాటు మరో నెల రోజుల్లో పాత మున్సిపాలిటీ ఆఫీసులో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. 100 పడకల ఆస్పత్రిని వర్ధన్నపేటలోనే నిర్మిస్తామంటూ ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై అఖిలపక్షనాయకులు హర్షం వ్యక్తం చేశారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు

## ఉల్లాసంగా ప్రారంభమైన క్రీడా పోటీలు



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు : కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహా రాల శాఖ, మేరా యువ భారత్ వరంగల్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 19-12-2025 నుండి 20-12-2025 వరకు క్రీడలు ప్రారంభమయ్యాయి.కబడ్డీ బాయ్స్ టగ్ ఫర్ గర్ల్స్ అథ్లెటిక్స్ (రన్నింగ్) 100 మీటర్స్ గర్ల్స్ మరియు బాయ్స్, మరియు బ్యాడ్మింటన్ బాయ్స్ అండ్ గర్ల్స్ హనుమకొండ జిల్లా జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు సంబంధించిన యువజన సంఘాలు మరియు విద్యార్థిని,విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభించినట్లు మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెంట్ బానోతు దేవీలాల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు.

## 21న టీఆర్టీఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సదస్సు

హైదరాబాద్, : ఈనెల 21న హైదరాబాద్ నాగొల్‌లో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) ఆధ్వర్యంలో విద్యాసదస్సును నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్, ప్రధానకార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యలు, విద్యా విధానాల్లో అవసరమైన మార్పులు, భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందించేందుక తీసుకోవాల్సిన చర్యలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారుఈ విద్యాసదస్సుకు రాష్ట్ర మంత్రులు డీ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రస్తుత టీఆర్టీఎఫ్ ఉమ్మడి ఏపీలో ఏపీటీఎఫ్‌గా ఏర్పాటై ఎనిమిది దశాబ్దాలు పూర్తవుతున్న సందరరేగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సుకు పలువురు ఎమ్మెల్సీలు, ఉద్యోగుల జేఏసీ నేతలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, టీఆర్టీఎఫ్ నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు.

# ప్రజల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు : అవసరమున్న ప్రతి డివిజన్లలో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 43వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్, వినాయకనగర్, సత్యసాయి నగర్, నక్కలపల్లి, గ్రామాల్లో సూమరు రూ.2.86 కోట్లతో సీసీ రోడ్డు,సీసీ డ్రైన్ లు మరియు పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆయా వార్డులలో స్థానిక ప్రజలతో కలిస్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు.చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ని సత్కరించికుని కృతజ్ఞతలు తెలిపారుఅనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ప్రతి పనిని త్వరగతిన పూర్తి చేసేలా అధికార యంత్రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రతి డివిజన్లలో అభివృద్ధి పర్యటనలు చేస్తున్న క్రమంలో ప్రజలనుంచి విశేష ఆదరణ కనిపిస్తుందని అన్నారు.ఇటీవలే జరిగిన కౌన్సిలో విలీన గ్రామాల సుమారు 15కోట్లతో ప్రతిపాదనలు చేశానని, మున్సిపల్ పరిధిలో గతంలో కంటే మెరుగైన సౌకర్యాలు,సంక్షేమాలు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.వచ్చే నెలలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు మొదలుకానున్నాయని వెల్లడించారు.పనులలో కొత్త సీసీ రోడ్లకు సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.వచ్చే ఏడాది చివరకి నియోజవకర్గ పరిధిలో ప్రధాన,అత్యవసర రోడ్లు,డ్రైన్ ల నిర్మాణాలు పూర్తి అవుతాయని హామీ ఇచ్చారుపనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాల విషంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.అధికారులు సైతం జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో వెళ్లి పర్యటనలు చేయాలని సూచించారు.నాణ్యత ప్రమాణాల్లో తేడావస్తే అధికారులు,సంబధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పదని అన్నారుఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.





## మృతురాలి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 19,తరంగాలు : మృతురాలి భౌతిక దేహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. వర్ధన్నపేట మండలం కట్రీయాల గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాటికాయాల కుమారస్వామి మాతృమూర్తి తాటికాయల సత్తెమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్‌కుమారస్వామి తల్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో 7 వ వార్డు సభ్యులు ఎలికట్టే చిన్న రాజు, కాంగ్రెస్ యువ నాయకులు కొండ్రతి సంతోష్,ఇరుకు బాబు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ సారీలో మరింత అందంగా..!

సౌత్ ప్రేక్షకులకు పెద్దగా తెలియక పోవచ్చు కానీ నార్త్ ఇండియన్ ప్రేక్షకులకు షామా సికిందర్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈమె ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తోంది. 16 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన షామా సికిందర్ ఎన్నో ఎత్తు పల్లాలను చవి చూసింది. అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంది, దారుణమైన ఫ్లాప్స్ ను చవిచూసింది. ముఖ్యంగా ఈమె బుల్లి తెరపై స్టార్‌డంను దక్కించుకుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా ఈమెను చూసి ఎంతో మంది ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. బుల్లి తెర నుంచి వెండి తెరపై ఈమె ప్రయాణం సాగింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా నార్త్ ఇండియా నుంచి సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకుల్లోనూ గుర్తింపు దక్కించుకునే ప్రయత్నాలు చేస్తోందిషామా సికిందర్ సోషల్ మీడియా ఫాలోయింగ్...ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న షామా సికిందర్ ఎప్పటికప్పుడు తన కొత్త అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతూ ఉంటుంది. ఆమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. బాలీవుడ్ హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు ఆకట్టుకుంటూ ఉంటాయి. అందుకే ఈమె ఫోటోలు చూసిన చాలా మంది సోషల్ మీడియాలో ఇంత అందంగా ఉన్నారు ఎందుకు సినిమాల్లో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకోలేక పోయారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తన అందమైన రూపంతో పాటు పాటు, తన విభిన్నమైన ఔట్ ఫిట్ కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందమైన ఫోటోల కారణంగా వార్తల్లో నిలిచింది. ఇందుకే షామా సికిందర్ అందగత్తె అనే విధంగా అందంగా ఫోటోలో కనిపిస్తోందిరెడ్ సారీలో అందంగా..సాధారణంగానే ముద్దుగుమ్మలు చీర కట్టులో కాస్త ఎక్స్ పోజ్ చేస్తే వైరల్ కావడం పరిపాటిగా వస్తుంది. ఇక షామా సికిందర్ వంటి ముద్దుగుమ్మలు చీర కట్టి, అది కూడా రెడ్ సారీ కావడంతో చూపు తిప్పనివ్వడం లేదు. క్లీ వేజ్ షో చేస్తూ రెడ్ సారీ లో షామా సికిందర్ పిచ్చెక్కిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్నారు ఏంటి మేడం అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు.  కానీ మీ కెరీర్ ఆరంభంతో పోల్చితే ఇప్పుడే మరింత అందంగా ఉన్నారు అంటూ ఈ అమ్మడి అందం గురించి ప్రముఖంగా సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్న ఈ ఫోటోలు చూసిన తర్వాత బాలీవుడ్ నుంచి ఈమెకు ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నార



# థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌పై వెంకీ మామా మాటేంటీ?

వెంకటేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నాడు. చిరు నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గలో గెస్ట్ రోల్ చేస్తున్న వెంకీ ఇప్పటికే తన షూటింగ్ పార్ట్‌ని పూర్తి చేసుకుని త్రివిక్రమ్ మూవీకి షిఫ్ట్ అయిపోయాడు.దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ సంచలనం స ృష్టించిన మూవీ దృశ్యం. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ, సింహాళ, చైనీస్ భాషల్లో రీమేక్ అయి అన్ని చోట్లా బ్లాక్ బస్టర్ హిట్ అయి బాక్సాఫీస్ వద్ద కలెక్షన్‌ల వర్షం కురిపించింది. ఇక పెకండ్ ఇన్‌స్టాల్ మెంట్ అయిన దృశ్యం 2ని తెలుగులో వెంకటేష్, హిందీలో అజయ్ దేవగన్, కన్నడలో వి. రవిచంద్రన్ నటించారు. సీక్వెల్ కూడా బ్లాక్ బస్టర్ కావడంతో ఇప్పుడు అందరి ద ృష్టి దృశ్యం 3పై పడింది. ఇప్పటికే మలయాళంలో సీక్వెల్ షూటింగ్‌ని మోహన్ లాల్, డైరెక్టర్ జీతూ జోసెఫ్ పూర్తి చేశారప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ప్రథమార్థంలోదృశ్యం 3ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి.



# ‘పెద్ది’, ‘ప్యారడైజ్’.. ఒకరు డిసైడ్ అయినట్లేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, నేచురల్ స్టార్ నాని.. ఇప్పుడు తమ తమ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అటు చరణ్ పెద్ది మూవీని కంప్లీట్ చేస్తుండగా.. ఇటు నాని ప్యారడైజ్ షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఇప్పటికే రెండు చిత్రాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతుండగా.. రెండింటిపై భారీ అంచనాలు ఉన్నాయిఆ రెండు సినిమాలను కూడా వచ్చే ఏడాది మార్చిలో రిలీజ్ చేస్తున్నట్లు ఆయా మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. చరణ్ బర్త్ డే సందర్భంగా మార్చి 27వ తేదీన పెద్దిని రిలీజ్ చేయనున్నట్లు ప్రకటన వచ్చింది. ఆ మూవీ రిలీజ్ కు ముందు రోజు ప్యారడైజ్ ను మార్చి 26వ తేదీన విడుదల చేయనున్నట్లు అనౌన్స్మెంట్ వచ్చిందిఅయితే రెండు భారీ బడ్జెట్ చిత్రాలు ఒకరోజు తేడాతో రిలీజైతే బాక్సాఫీస్ వద్ద ఎలాంటి క్లాష్ వస్తుందో తెలిసిన విషయమే. రిజల్ట్ పక్కన పెడితే.. కలెక్షన్లపై తీవ్ర ప్రభావం ఉంటుంది. కాబట్టి చరణ్.. నానిలో ఎవరో ఒకరు డ్రాప్ అవ్వడం బెటర్ అని అంతా అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పోస్ట్ పోన్ అనౌన్స్మెంట్ రాలేదుకాబట్టి రెండు సినిమాలు అప్పుడే రిలీజ్ అవుతున్నాయా.. లేదో ఒక చిత్రం వాయిదా పడుతుందా అని అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు ప్యారడైజ్ మూవీ పోస్ట్ పోన్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చిలో కాకుండా.. పెద్దితో పోటీ పడకుండా.. సమ్మర్ లో రిలీజ్ చేయాలనే యోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారంప్రస్తుతం షూటింగ్ పై ఫోకస్ పెట్టి.. త్వరలోనే మ్యాసివ్ అప్డేట్ తో ప్యారడైజ్ మేకర్స్ ప్రకటన ఇవ్వనున్నారని ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. అయితే ప్యారడైజ్ మూవీనే పోస్ట్ పోన్ అవుతుందని కొన్ని రోజులుగా సినీ మేకర్స్ స్టార్ట్ చేయలేదు. కంటిన్యూగా అప్డేట్స్ ఇవ్వడం లేదుకానీ పెద్ది మేకర్స్ మాత్రం.. వరుస అప్డేట్స్ తో సందడి చేస్తున్నారు. రీసెంట్ గా వచ్చిన చికిరి చికిరి సాంగ్.. ఓ రేంజ్ లో అందరినీ ఆకట్టుకుంది. ఇప్పుడు న్యూ ఇయర్ స్పెషల్ గా డిసెంబర్ 31వ తేదీన మరో అప్డేట్ రానుంది. సంక్రాంతికి ఇంకో అప్డేట్ ఇవ్వనున్నారని సమాచారం. దీంతో ఓవైపు షూటింగ్ పూర్తి చేస్తూ.. మరోవైపు సినిమాపై బజ్ క్రియేట్ చేస్తున్నారని చెప్పాలి. మొత్తానికి చరణ్ తో పోటీ విషయంలో నాని వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నారు!





# కుదిరితే రుక్మిణి.. లేదంటే భాగ్య శ్రీ..!

టాలీవుడ్ లో కొత్త భామల సందడి కనిపిస్తుంది. మొన్నటిదాకా స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కాస్త వెనక్కి తగ్గగా అందరి చూపు ఈ కొత్త హీరోయిన్స్ వైపు మళ్లిటాలీవుడ్ లో కొత్త భామల సందడి కనిపిస్తుంది. మొన్నటిదాకా స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కాస్త వెనక్కి తగ్గగా అందరి చూపు ఈ కొత్త హీరోయిన్స్ వైపు మళ్లింది. అందులో ముఖ్యంగా ఒక ఇద్దరి హీరోయిన్స్ గురించి సోషల్ మీడియాలో రెగ్యులర్ డిస్కషన్ జరుగుతుంది. ఇంతకీ ఎవరా ఇద్దరు అంటే ఒకరు భాగ్య శ్రీ బోర్స్ కాగా.. మరొకరు రుక్మిణి వసంత్. ఈ అందాల భామల ఇద్దరు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నారుటాలీవుడ్ లో స్టార్ రేంజ్.కాంతారా చాప్టర్ 1 తో రుక్మిణి సౌత్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అది చాలదు అన్నట్టుగా అమ్మడు ఎన్ టీ ఆర్ నెక్స్ట్ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. తారక్ తో సినిమా అంటే టాలీవుడ్ లో స్టార్ రేంజ్ దక్కినట్టే లెక్క. రుక్మిణికి తెలుగు యూత్ లో ఉన్న ఫాలోయింగ్ చూసి దర్శక నిర్మాతలంతా ఆమె కోసం క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది. రుక్మిణి కూడా టాలీవుడ్ లో తన సత్తా చాటేందుకు రెడీ అవుతుందిఇక భాగ్య శ్రీ బోర్స్ కూడా తెలుగు యువత మనసులు గెలిచింది. రీసెంట్ గా రాం తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో మెప్పించింది అమ్మడు. కెరీర్ లో ఒక్క సాలిడ్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీకి తిరుగు ఉండదు. అందుకే నెక్స్ట్ పాన్ ఇండియా సినిమాలనే టార్గెట్ చేసుకుందని తెలుస్తుంది. భాగ్య శ్రీ ఖాతాలో ఒక భారీ హిట్ పడితే మాత్రం సౌత్ లో ఆమె టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని చెప్పొచురుక్మిణి వసంత్, భాగ్య శ్రీ బోర్స్ ఎవరి బలాలు వారివి. కాకపోతే రుక్మిణి గ్లామర్ కన్నా తన నటనతో ఎక్కువ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఐతే భాగ్య శ్రీ నుంచి ఆడియన్స్ గ్లామర్ షో కూడా ఆశిస్తున్నారు. అమ్మడు కూడా అందుకు రెడీ అన్నట్టుగానే ఉంది. తొలి సినిమా మిస్టర్ బచ్చన్ లోనే భాగ్య శ్రీ గ్లామర్ ఎటాక్ ఆడియన్స్ ని ఫిదా చేసిందిప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలని.సో ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా తెలుగులో వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలని కోరుతున్నారు. భాగ్య శ్రీ నెక్స్ట్ అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. రుక్మిణి వసంత్ ఎన్టీఆర్ తో డ్రాగన్ చేస్తుండగా ఆ నెక్స్ట్ కూడా స్టార్ సినిమాలు డిస్కషన్ జరుగుతున్నట్టు తెలుస్తుందిరుక్మిణి ఆల్రెడీ స్టార్స్ తో నటిస్తుంది కాబట్టి భాగ్య శ్రీతో పోలిస్తే కాస్త అడ్వాన్స్ గా ఉంది. ఐతే భాగ్య శ్రీ గ్లామర్ షో మాత్రం ఆడియన్స్ ని తెగ డిస్టర్బ్ చేస్తుంది. అమ్మడి ఖాతలో ఒక్క సూపర్ హిట్ పడినా భాగ్య శ్రీ రేంజ్ మారిపోతుందని చెప్పొచ్చు.

# రవితేజ  టీజర్.. ఎలా ఉందంటే..

కిషోర్ తిరుమల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పుడిప్పుడే బజ్ పెరుగుతోంది. లేటెస్ట్ గా రిలీజ్ అయిన టీజర్ ఆ అంచనాలను మరో మెట్టు ఎక్కించి, వినోదాల విందు ఖాయం అనిపించేలా ఉందిమాస్ మహారాజా రవితేజ అంటేనే హై వోల్టేజ్ ఎనర్జీ. కానీ ఈ మధ్య కాలంలో ఆయన నుంచి వరుసగా సీరియస్ యాక్షన్ సినిమాలే వస్తున్నాయి. రవితేజ మార్క్ కామెడీని, ఆ టైమింగ్ ను ఫ్యాన్స్ గట్టిగా మిస్ అవుతున్నారు. ఆ లోటు తీర్చడానికే ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’  అంటూ వస్తున్నారు. కిషోర్ తిరుమల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పుడిప్పుడే బజ్ పెరుగుతోంది. లేటెస్ట్ గా రిలీజ్ అయిన టీజర్ ఆ అంచనాలను మరో మెట్టు ఎక్కించి, వినోదాల విందు ఖాయం అనిపించేలా ఉంటీజర్ స్టార్టింగ్ నుంచే రవితేజ తనదైన స్టైల్ లో నవ్వులు పూయించారు. ఇందులో ఆయన క్యారెక్టరైజేషన్ చాలా కొత్తగా, కాస్త కొంటెగా ఉంది. ఒకవైపు “నా భార్య అంటే నాకు ప్రాణం” అని అమాయకంగా చెబుతూనే, మరోవైపు బయట వ్యవహారాలు నడిపే చిలిపి భర్తగా రవితేజ చేసే రచ్చ మామూలుగా లేదు. “ఎవరైతే తప్పు చేసి.. ఆ తప్పు భార్యకు తెలిస్తే ఆమె బాధపడుతుందని భయపడతాడో.. వాడే అసలు సిసలైన మొగుడు” అనే ఫిలాసఫీ నవ్వులు తెప్పిస్తోంచాలా ఏళ్ల తర్వాత రవితేజలో ఆ పాత కామెడీ టైమింగ్ మళ్ళీ కనిపిస్తోంది. ‘వెంకీ’, ‘దుబాయ్ శీను’ సినిమాల్లోని రవితేజ బాడీ లాంగ్వేజ్, ఆ ఈజ్ మళ్ళీ ఈ టీజర్ లో చూస్తుంటే ఫ్యాన్స్ కు పండగే. అలాగే సునీల్ కూడా ఒకప్పటి కమెడియన్ లా కనిపించేలా ఉన్నాడు. సీరియస్ గ్ట్ దగ్గర ఆయన ఇచ్చే ఎక్స్ ప్రెషన్స్ హిలేరియస్ గా ఉన్నాయిఇక ఈ టీజర్ లో మరో హైలైట్ అంటే సునీల్, రవితేజ కాంబినేషన్. వీరిద్దరూ స్క్రీన్ మీద పక్కపక్కన కనిపిస్తేనే ఆటోమేటిక్ గా నవ్వు వచ్చేస్తుంది. చాలా కాలం తర్వాత వీరిద్దరి మధ్య మంచి కామెడీ ట్రాక్ సెట్ అయినట్లు అర్థమవుతోంది. వెన్నెల కిషోర్ కూడా తన మార్క్ కామెడీతో అలరించనున్నాడని హింట్ ఇచ్చారు. హీరోయిన్లు ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి గ్లామర్ డోస్ కూడా గట్టిగానే ఉందిటెక్నికల్ గా చూస్తే సినిమా చాలా రిచ్ గా ఉంది. సుధాకర్ చెరుకూరి నిర్మాణ విలువలు బాగున్నాయి. ఫారిన్ లొకేషన్స్, కలర్ ఫుల్ విజువల్స్ సినిమాకు ప్లస్ అయ్యేలా ఉన్నాయి. భీమ్స్ సిసిరోలియో అందించిన మ్యూజిక్ టీజర్ కు మంచి వైబ్ ఇచ్చింది. కిషోర్ తిరుమల రవితేజను చాలా ఫ్రెష్ గా, ఫ్యామిలీ ఆడియెన్స్ కు నచ్చేలా ప్రెజెంట్ చేశారనిపిస్తోంఏదేమైనా ఈ  టీజర్ తో రవితేజ సంక్రాంతి రేసులో కాంపిటీషన్ ఇచ్చేలా కనిపిస్తోంది.




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU** & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463** & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**